


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 463 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 13 ఆగస్టు 2025 | వెల : 4/-




## ‘గణాంకాలతో సిద్ధంగా ఉండండి’

- ఎన్నికల సంఘానికి సుప్రీం సూచన
- బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే.
- బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది.
- అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలి

# అప్రమత్తంగా ఉండాలి

- తెలంగాణలో భారీ వర్షాలు.. అన్ని శాఖల ఉద్యోగులకు సెలవులు రద్దు: సీఎం రేవంత్
- “ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలి
- భారీ వర్షాలు పడే జిల్లాలకు సిబ్బందిని ముందుగానే పంపించాలి
- రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను ప్రత్యేకంగా నియమించాలి



హైదరాబాద్

తెలంగాణలో భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ఇన్‌ఛార్జ్ మంత్రులు, అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మూడు రోజుల పాటు అన్ని శాఖల ఉద్యోగులకు సెలవులు రద్దు చేయాలని సీఎం ఆదేశించారు. ఆకస్మిక వరదలు వస్తే ఎయిర్‌లిఫ్టింగ్‌కు హెలికాప్టర్లు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. “ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలి. భారీ వర్షాలు పడే జిల్లాలకు సిబ్బందిని ముందుగానే పంపించాలి. రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ - మిగతా3లో



## తెలంగాణ ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై దృష్టి

- దేశవ్యాప్తంగా 12,800 శత్రు ఆస్తులున్నాయి
- 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయి
- ఎనిమీ ప్రాపర్టీస్ వేలం ద్వారా సర్కార్‌కు రూ.107 కోట్ల ఆదాయం
- ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, శత్రు ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలి

ఢిల్లీ

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కార్యాలయంలో పునరావాస విభాగం సీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్షక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల - మిగతా3లో



## అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగింపు

- వాణిజ్యం, పెట్టుబడులను పెంచడమే లక్ష్యంగా వాషింగ్టన్‌తో సంప్రదింపులు జరుపుతున్నాం
- భారత్ నుంచి ఎగుమతి అయ్యే కొన్ని వస్తువులపై అమెరికా ఆగస్టు 7 నుంచి 25 శాతం సుంకం విధించింది
- దీనివల్ల అమెరికాకు జరిగే మొత్తం భారత ఎగుమతుల్లో దాదాపు 55 శాతం విలువపై ప్రభావం పడుతుందని అంచనా

## ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు



- ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ
- దుష్టశక్తుల బారినుంచి తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని,
- కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉంది
- ఈసీ తీరుతో రాజ్యాంగానికి విఘాతమని, తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నాం

## బీసీ గర్జన సభ మరోసారి వాయిదా

- భారీ వర్ష సూచన నేపథ్యంలో కరీంనగర్ వేదికగా నిర్వహించ తలపెట్టిన ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటన
- భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా
- ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించింది




హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కథన భేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో కరీంనగర్ వేదికగా నిర్వహించ తలపెట్టిన ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు - మిగతా3లో




## తెలంగాణ రహదారి అభివృద్ధికి నూతన శకం

- మంత్రి సీతక్క
- హామ్ ప్రాజెక్టును ఆవిష్కరించిన మంత్రులు
- రహదారి అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హామ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించాం
- రోడ్లు-భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ సంయుక్తంగా ఈ విధానాన్ని ముందుకు తీసుకెళ్తుంది

## ఆధార్ అప్‌డేట్ ఉంటేనే..

# ఫ్రీ జర్నీ!!

- “అమ్మా.. ఆధార్ కార్డ్ అప్‌డేట్ ఉండాలె. లేకుంటే పైసలిచ్చి టికెట్ తీసుకోండి..”
- తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్న మాట
- “ఇయ్యాల్టికి వదిలేస్తున్నాం.. రేపటికల్లా అప్‌డేట్ చేసుకోండ్రి..
- లేకుంటే మాత్రం ఊకోం.” ఇది మరికొందరు కండకర్లు చెబుతున్న మాట.
- ఆధార్ కార్డులో ఆంధ్రప్రదేశ్ అని ఉండడమే అందుకు ప్రధాన అభ్యంతరం



హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు ఆధార్ అప్‌డేట్ ఉంటేనే ఆ ప్రయాణం వర్తిస్తుందని పలువురు కండక్టర్లు తెగేసి చెబుతున్నారు. ఆధార్ కార్డులో ఆంధ్రప్రదేశ్ అని ఉండడమే అందుకు ప్రధాన అభ్యంతరంగా చెబుతున్నారు. మన దేశంలో ఆధార్ కార్డులు జారీ అయ్యాక ఇప్పటిదాకా ఎలాంటి అప్‌డేట్ చేసుకోని వాళ్లు కోట్లలోనే ఉన్నారు. అదే టైంలో.. కేవలం పేర్లు, డేట్ ఆఫ్ బర్త్ మాత్రమే మార్చేసుకున్నవాళ్లు ఉన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ఉమ్మడి జిల్లాల పేరుమీదే.. ఏపీ రాష్ట్రం అలాగే ఉండిపోతూ వచ్చింది. అయితే తెలంగాణలో ఫ్రీ జర్నీ అమలై ఏడాదిన్నర పైనే అవుతోంది. ఈ క్రమంలో ఆధార్ అప్‌డేట్ - మిగతా3లో



## సీబీఐకి వామనరావు హత్య కేసు


- లాయర్ గట్టు వామనరావు దంపతుల కేసును సిబిఐ కి బదిలీ చేస్తూ ఆదేశాలు
- తన కొడుకు, కోడళ్ళ హత్య కేసును సిబిఐకి బదిలీ చేయాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు గట్టు కిషన్ రావు.
- లాయర్ దంపతుల హత్య కేసును తిరిగి విచారణ జరపాలి
- పిటిషనర్ గట్టు కిషన్ రావుకు భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశం




## దేశంలో 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై

- “దేశంలోని దాదాపు అన్ని రైల్వే స్టేషన్లలో టెలికాం సంస్థలు 4జీ/5జీ సేవలను అందిస్తున్నాయి
- ప్రయాణికులు ఈ నెట్‌వర్క్‌లను డేటా కనెక్టివిటీ కోసం ఉపయోగించుకుంటున్నారు
- దీనికి అదనంగా, ప్రయాణికుల సౌకర్యార్థం 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై సౌకర్యాన్ని కూడా కల్పించాం”

## ఓవైపు యుద్ధ హెచ్చరికలు.. మరోవైపు నీటి కోసం అభ్యర్థనలు



- యుద్ధం గురించి ఆలోచించడం తప్ప మరో మార్గం లేదు
- పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌కు నిలిపివేసిన సింధూ జలాల సరఫరాను తిరిగి పునరుద్ధరించాలి
- ఈ ఒప్పందాన్ని నమ్మకంగా, న్యాయబద్ధంగా కొనసాగించాలని కోరుతున్నట్లు వెల్లడి

# ‘గణాంకాలతో సిద్ధంగా ఉండండి’

**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం సూచించింది. విచారణ క్రమంలో ఆర్జేడీ నేత మనోజ్ ఝా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి ‘సుప్రీం’ ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారుబీ గతంలో నమోదైన మరణాల సంఖ్యబీ ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది. బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం



చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా.. బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఇదిలా ఉండగా.. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. ఈ నెల 1న ముసాయిదా జాబితాను ప్రచురించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టక ముందు రాష్ట్రంలో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లుగా ఉండగా, ముసాయిదాలో అది 7.24 కోట్లకు తగ్గింది. సెప్టెంబర్ 30న తుది జాబితాను ప్రకటించనున్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

# సీబీఐకి వామనరావు హత్య కేసు

**న్యూఢిల్లీ :** గట్టు వామన రావు దంపతుల కేసు విచారణ జరిపిన సుప్రీంకోర్టులో కీలక తీర్పు వెలువరించింది. లాయర్ గట్టు వామనరావు దంపతుల కేసును సిబిఐ కి బదిలీ చేస్తూ ఆదేశాలు ఇచ్చింది సుప్రీంకోర్టు. తన కొడుకు, కోడళ్ళ హత్య కేసును సిబిఐకి బదిలీ చేయాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు గట్టు కిషన్ రావు. జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎస్ కే సింగ్ ల ధర్మాసనం కేసు విచారణ జరిపింది. గట్టు కిషన్ రావు తరపున సీనియర్ అడ్వకేట్ మేనక గురుస్వామి, చంద్రకాంత్ లు వాదనలు వినిపించారు. లాయర్ దంపతుల హత్య కేసును తిరిగి విచారణ జరపాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. అదే సమయంలో పిటిషనర్ గట్టు కిషన్ రావుకు భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశించింది. ఫిబ్రవరి 17 ,2021లో వామన్ రావు దంపతులు నడిరోడ్డు పై హత్యకు గురయ్యారు. పెద్దపల్లి జిల్లాలో కారులో వెళ్తుండగా కొందరు దుండగులు గట్టు వామన్ రావు దంపతులను అడ్డగించి అంతా చూస్తుండగానే నడిరోడ్డుపై దారుణంగా హత్య చేశారు. ఈ కేసును సిబిఐ కి అప్పగించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. పెద్దపల్లి జిల్లా కలవచర్ల వద్ద హైకోర్టు న్యాయవాదులు వామనరావు, నాగమణిలను దుండగులు నాలుగేళ్ల కిందట దారుణహత్య కావడంతో ఆ సమయంలో దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ హత్యకు సంబంధించి పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. లాయర్ గట్టు వామనరావు దంపతులు తమ హత్యకు కొన్ని రోజుల ముందే తమకు ప్రాణహాని ఉందని హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖ ద్వారా తెలియజేశారు. అప్పటినుంచి వారిపై బెదిరింపులు, ఒత్తిడి కొనసాగింది. శీలం రంగయ్య లాకప్ డెత్ కేసులో లాయర్ వామనరావు, నాగమణి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, ఆ కేసును వాపస్ తీసుకోవాలని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు వారిని




బెదిరించారు.అంతేగాక, రామగుండం సీపీ సత్యనారాయణతో లాయర్ వామనరావు దంపతులకు వాగ్వాదం జరిగినట్లు సమాచారం. అదే సమయంలో అప్పటి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుపై వామనరావు పలు కేసులు వాదిస్తూ ఉండటం ఏకంగా దంపతుల హత్యకు ప్రధాన కారణమై ఉండొచ్చన్న ఆరోపణలు ఉన్నాయి. ఆపై వామనరావు మరణించేముందు చివరిక్షణంలో ఇచ్చిన వాంగ్మూలంలో, తనపై కుంట శ్రీను దాడి చేశాడని వెల్లడించారు. కుంట శ్రీను ఆ సమయంలో మంథని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా ఉన్నారు. ఈ కేసులో ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారని రామగుండం సీపీ తెలిపారు. కానీ ఆ కేసులో నిందితులను సకాలంలో అరెస్ట్ త్వరితగతిన విచారణ జరపలేదని విమర్శలు వచ్చాయి.లాయర్ వామనరావు దంపతుల హత్యపై హైకోర్టు న్యాయవాదులు ఆ సమయంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సుపారీ హత్యేనని ఆరోపించారు, హైకోర్టు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో విచారణ జరిపించాలని సైతం బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ప్రాణహాని ఉందని తెలిపిన వ్యక్తిని ప్రభుత్వం ఎందుకు భద్రత కల్గించలేదని ప్రశ్నించింది

## వీధికుక్కలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..

# సీజేఐకి బాలీవుడ్ నటుడి రిక్వెస్ట్

**ఢిల్లీ** ఎన్‌సీఆర్ పరిధిలోని వీధికుక్కలను షెల్టర్ హోమ్స్‌కు పంపాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. పలువురు బాలీవుడ్ ప్రముఖులు నిర్ణయంపై బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నారు. వీధికుక్కల అంశంపై ఆదేశాలను సవరించాలని కోరుతూ బాలీవుడ్ హీరో జాన్ అబ్రహం మంగళవారం సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌కి లేఖ రాశారు. అదే సమయంలో వరుణ్ ధావన్, జాన్వీ కపూర్ సైతం కోర్టు నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెటా డైరెక్టర్‌గా ఉన్న జాన్ అబ్రహం కుక్కలన్నీ వీధికుక్కలు కావని.. సమాజంలో భాగమని, వాటిని చాలామంద్రి ప్రేమిస్తారన్నారు. వాటిని చాలామంది, ముఖ్యంగా ఢిల్లీ వాసులు ప్రేమించే కమ్యూనిటీ కుక్కలుగా అంగీకరిస్తారని ఆశిస్తున్నట్లు లేఖలో జాన్ పేర్కొన్నారు. కోర్టు తాజా ఉత్తర్వులు.. జంతు జనన నియంత్రణ నియమాలు-2023, ఈ అంశంపై సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన నిర్ణయాలకు విరుద్ధంగా పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో వీధికుక్కలను తొలగించడం వల్ల సమస్య పరిష్కారం కాదని.. ఈ నిర్ణయాన్ని సమీక్షించి, సవరించాలని కోరారు. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్, నటుడు వరుణ్ ధావన్ సుప్రీం ఉత్తర్వులు అన్యాయంగా పేర్కొంటూ సోషల్ మీడియా వేదికగా అసంతృప్తిని వ్యక్తం చేశారు. జాన్వీ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీని షేర్ చేసింది. వీధికుక్కలు సమాజంలో భాగంగా పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం టీ స్టాల్ బయట బిస్కెట్ల కోసం వేచి ఉండే, రాత్రంతా దుకాణాలకు కాపలాగా ఉండే.. పిల్లలు పాఠశాల నుంచి వచ్చే సమయంలో తోకలు ఊపుతూ స్వాగతించే ఈ కుక్కలేనని పేర్కొన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం జైలు శిక్ష కాదని.. వీధికుక్కలను షెల్టర్‌లలో



ఉంచడం ఆచరణాత్మక పరిష్కారం కాదని.. నైతికమైంది కాదని పేర్కొన్నారు. బదులుగా పెద్ద ఎత్తున స్టెరిలైజేషన్, టీకాలు వేయడం, క్యూనిటీ ఫీడింగ్ జోన్‌లు, అడాప్టింగ్ క్యాంపెన్ వంటి చర్యలు తీసుకోవాలని కోరింది. వరుణ్ ధావన్ ఇన్‌స్టా సోర్టీలో సుప్రీం నిర్ణయాన్ని వ్యతిరేకించాడు. వరుణ్ చాలా సంవత్సరాలు పలు జంతువులను పెంచుకుంటున్నాడు. గతంలోనూ జంతువుల హక్కుల కోసం గళం విప్పాడు. రవీనా టాండన్ సుప్రీం నిర్ణయంపై స్పందించింది. స్థానిక సంస్థలు టీకాలు వేయడం, స్టెరిలైజేషన్ క్యాంపెన్ సరిగ్గా చేసి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదని పేర్కొన్నారు. ప్రజల భద్రత, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై కుక్కల దాడుల ఘటనపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం వీధికుక్కలను షెల్టర్ హోమ్స్‌కు తరలించాలని.. తరలింపును అడ్డుకునే సంస్థలు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. ఈ కుక్కలకు స్టెరిలైజేషన్, టీకాలు వేయాలని కూడా కోర్టు ఆదేశించింది. కుక్క కాట్లు, రేబిస్ మరణాలు పెరిగిన నేపథ్యంలో సుప్రీంకోర్టు కేసును సుమోటోగా తీసుకొని విచారించిన కోర్టు.. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ పిల్లలు, శిశువుల భద్రత అత్యంత కీలకమైందని.. కొందరు తమను తాము జంతు ప్రేమికులుగా పిలుచుకున్నంత మాత్రాన వారి భద్రతను ప్రమాదంలో పడేయలేమన్నారు. ఈ వ్యాఖ్యలపై పలువురు జంతు ప్రేమికులు, సంస్థలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

## అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగింపు

న్యూఢిల్లీ : అమెరికా కొన్ని భారతీయ ఉత్పత్తులపై కొత్తగా సుంకాలు విధించినప్పటికీ, ఆ దేశంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వాణిజ్యం, పెట్టుబడులను పెంచడమే లక్ష్యంగా వాషింగ్టన్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద మంగళవారం లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత్ నుంచి ఎగుమతి అయ్యే కొన్ని వస్తువులపై అమెరికా ఆగస్టు 7 నుంచి 25 శాతం సుంకం విధించిందని మంత్రి తెలిపారు. దీనివల్ల అమెరికాకు జరిగే మొత్తం భారత ఎగుమతుల్లో దాదాపు 55 శాతం విలువపై ప్రభావం పడుతుందని అంచనా వేస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా, మరికొన్ని భారతీయ వస్తువులపై ఈ నెల, అంటే ఆగస్టు 27 నుంచి అదనంగా మరో 25 శాతం సుంకాన్ని విధించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి కీలక రంగాల ఉత్పత్తులపై ఇప్పటివరకు ఎలాంటి అదనపు సుంకాలు విధించలేదని ఆయన స్పష్టం చేశారు.అమెరికా విధించిన సుంకాల వల్ల భారత ఎగుమతులపై, ముఖ్యంగా టెక్స్‌టైల్స్ రంగంపై పడే ప్రభావాన్ని అంచనా వేస్తున్నామని జితిన్ ప్రసాద తెలిపారు. ఉత్పత్తి నాణ్యత, డిమాండ్, ఒప్పందాలు వంటి అనేక అంశాలు ఈ ప్రభావాన్ని నిర్ధారిస్తాయని అన్నారు. ఈ విషయంపై ఎగుమతిదారులు, పారిశ్రామిక వర్గాలతో సహా అన్ని భాగస్వామ్య పక్షాలతో ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని ఆయన చెప్పారు. రైతులు, కార్మికులు, పారిశ్రామికవేత్తలు, ఎంఎస్‌ఎంఈల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని హామీ ఇచ్చారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న తాజా సుంకాల నిర్ణయాలను భారత ప్రభుత్వం “అన్యాయమైనవి, అహేతుకమైనవి, సమర్థనీయం కానివి” అని అభివర్ణించింది. “భారతదేశంలోని 140 కోట్ల ప్రజల ఇంధన భద్రతను దృష్టిలో ఉంచుకుని, మార్కెట్ అంశాల ఆధారంగానే మా దిగుమతులు ఉంటాయి. ఈ విషయంలో మా వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. అనేక ఇతర దేశాలు కూడా తమ జాతీయ ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటుంటే... కేవలం భారత్‌పైనే అమెరికా అదనపు సుంకాలు విధించడం అత్యంత దురదృష్టకరం” అని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు 2025 మార్చిలో ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు ఐదు విడతల చర్చలు జరగ్గా, చివరిసారిగా జులై 14 నుంచి 18 వరకు వాషింగ్టన్‌లో సమావేశమయ్యారు.

## దేశంలో 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై

**న్యూఢిల్లీ :** రైల్వే ప్రయాణికు లకు భారతీయ రైల్వే శుభవార్త అందించింది. కేంద్ర ప్రభుత్వ ‘డిజిటల్ ఇండియా’ కార్యక్ర మాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో దేశవ్యాప్తం గా 6,115 రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సేవలను అందుబా టులోకి తెచ్చినట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నెల 8న రాజ్యసభలో అధికారికంగా వెల్లడించారు. రాజ్యసభ ఎంపీ స్వాతి మాలివాల్ అడిగిన ప్రశ్నకు మంత్రి అశ్విని వైష్ణవ్ లిఖితపూర్వకంగా సమాధానమి చ్చారు. “దేశంలోని దాదాపు అన్ని రైల్వే స్టేషన్లలో టెలికాం సంస్థలు 4జీ/5జీ సేవలను అందిస్తున్నాయి. ప్రయాణికులు ఈ నెట్‌వర్క్‌లను డేటా కనెక్టివిటీ కోసం ఉపయోగించుకుంటున్నారు. దీనికి అదనంగా, ప్రయాణికుల సౌకర్యార్థం 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై సౌకర్యాన్ని కూడా కల్పించాం” అని ఆయన తన ప్రకటనలో స్పష్టం చేశారు. రైల్‌టెల్ సంస్థ ఆధ్వర్యంలో ‘రైల్‌వైర్’ పేరుతో ఈ ఉచిత వైఫై సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వైఫై సేవలు అందుబాటులో ఉన్న ప్రధాన స్టేషన్ల జాబితాలో సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లు కూడా ఉన్నాయి. వీటితో పాటు న్యూఢిల్లీ, ముంబై సెంట్రల్, చెన్నై సెంట్రల్, హౌరా, బెంగళూరు (యశ్వంత్‌పుర్), అహ్మదాబాద్, భోపాల్, పుణె, భువనేశ్వర్, అమృత్‌సర్, ఎర్నాకుళం, ప్రయాగ్‌రాజ్ వంటి అనేక నగరాల్లోని స్టేషన్లలో కూడా ఈ సౌకర్యం కల్పించారు.ప్రయాణికులు తమ స్మార్ట్‌ఫోన్లలో వైఫై ఆప్షన్ ద్వారా ‘రైల్‌వైర్’ నెట్‌వర్క్‌ను ఎంచుకుని, తమ మొబైల్ నంబర్‌ను నమోదు చేయాలి. అనంతరం ఫోన్‌కు వచ్చే ఓటీపీ (రాఖ)ని ఎంటర్ చేయడం ద్వారా ఉచిత ఇంటర్నెట్‌ను ఉపయోగించుకోవచ్చు. ఈ సేవలతో ప్రయాణికులు స్టేషన్ ప్రాంగణంలో ఉన్నప్పుడు ఆన్‌లైన్ పనులు చేసుకోవడానికి, వీడియోలు చూడటానికి వీలు కలుగుతుంది.

## ఓవైపు యుద్ధ హెచ్చరికలు.. మరోవైపు నీటి కోసం అభ్యర్థనలు

**ఇస్లామాబాద్:** భారత్‌పై పాక్ ఉగ్రవాదులు దాడుల నేపథ్యంలో పాకిస్థాన్‌కు సింధూ జలాలను ఆపేస్తూ.. భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీనిపై ఓ వైపు పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మాజీ మంత్రి బిలావల్ భుట్టో బెదిరింపులకు పాల్పడుతుండగా.. మరోవైపు తమకు నీటిని విడుదల చేయాలని ఆ దేశ విదేశాంగ శాఖ భారత్‌ను వేడుకుంటోంది.



పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌కు నిలిపివేసిన సింధూ జలాల సరఫరాను తిరిగి పునరుద్ధరించాలని ఆ దేశ విదేశాంగ శాఖ తాజాగా న్యూదిల్లీని కోరింది. ఈ ఒప్పందాన్ని నమ్మకంగా, న్యాయబద్ధంగా కొనసాగించాలని కోరుతున్నట్లు తెలిపింది. మరోవైపు పాకిస్థాన్ సైన్యాధిపతి అసీం మునీర్ భారత్‌పై అణు హెచ్చరికలు చేస్తూ.. నోరు పారేసుకుంటున్నారు. ‘భారత్ అనేది హైవేపై వస్తున్న ఒక మెర్సిడెస్ కారులాంటిది. కానీ.. పాకిస్థాన్ మాత్రం కంకరతో నిండిన ఓ డంప్ లారీలాంటిది. ఒకవేళ కారు వచ్చి లారీని ఢీకొంటే ఎవరికి నష్టం?” అని మునీర్ తన ప్రసంగంలో పేర్కొన్నట్లు జాతీయ మీడియాలో సోమవారం కథనాలు వచ్చాయి. ఆ దేశ విదేశాంగశాఖ మాజీ మంత్రి బిలావల్ భుట్టో సైతం భారత్‌పై పిరికిపంద ప్రేలాపనలు చేశారు. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగితే.. యుద్ధం గురించి ఆలోచించడం తప్ప మరో మార్గం లేదని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారు. ఈ నేపథ్యంలో నీటిని విడుదల చేయాలని భారత్‌ను, పాక్ విదేశాంగ శాఖ అభ్యర్థించడం గమనార్హం. 1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడి దృష్ట్యా దీని అమలును న్యూదిల్లీ నిలిపివేయడంతో దాయాది దేశానికి నీటి కష్టాలు తీవ్రమయ్యాయి. జలాశయాల్లో నీటిమట్టం దారుణంగా పడిపోయింది. ఇక వాటినుంచి నీటిని తీసుకోలేని స్థితి ఎదురవుతోంది. గతేడాదితో పోలిస్తే సింధు బేసిన్‌లో నీటి ప్రవాహం 15 శాతం తగ్గింది. వేసవిలో పంటలు ఎండి కష్టాల్లో పడిన రైతులకు ఖరీఫ్‌లో మరిన్ని కష్టాలు తప్పవని నిపుణులు చెబుతున్నారు. భారత్ నిర్ణయంతో 21 శాతం నీటి కొరత ఏర్పడుతుందని పాక్ అంచనా వేసింది. అయితే ఉగ్రవాదంపై పాక్ తీరు మారే వరకూ ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టంచేసింది.

## ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు

కేంద్ర ఎన్నికల సంఘం తనపని తాను సక్రమంగా చేయడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఒక మనిషి, ఒక ఓటు అనేది రాజ్యాంగానికి భూమిక అని రాహుల్‌గాంధీ అన్నారు. ఒకరికి ఒక ఓటు అనే అంశాన్ని ఈసీ తుంగలో తొక్కిందని విమర్శించారు. ఈసీ తీరుతో రాజ్యాంగానికి విఘాతమని, తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని చెప్పారు. ఒకరికి ఒక ఓటే ఉండేలా చూసే బాధ్యత ఎన్నికల సంఘానిదని, కానీ ఎన్నికల సంఘం తన బాధ్యతను సక్రమంగా నెరవేర్చడం లేదని ఆరోపించారు. దుష్టశక్తుల బారినుంచి తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని, ఇక ముందు కూడా రాజ్యాంగాన్ని కాపాడుతూనే ఉంటామని రాహుల్‌గాంధీ చెప్పారు. ఎన్నికల సంఘం అవకతవకలకు పాల్పడుతున్న తీరుపై గతంలో తమ దగ్గర రుజువులు లేవని, ఇప్పుడు రుజువులు ఉన్నాయని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో వెనకడుగు వేసే సమస్యే లేదని వ్యాఖ్యానించారు.

సూర్య



# తెలంగాణ రహదారి అభివృద్ధికి నూతన శకం

హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నాక్ ఆడిటోరియంలో హామ్ ప్రాజెక్టు రహదారులపై కీలక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డా. ధనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. రోడ్లు-భవనాల కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, రోడ్లు-భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఔ. శ్రీధర్, ఈఎన్సీలు, సీఈలు, ఇంజనీర్లు, బ్యాంకర్లు, కాంట్రాక్టర్లు, వర్క్ ఏజెన్సీలు పాల్గొన్నారు. మంత్రులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి హామ్ ప్రాజెక్టు విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖ ల్లో ఒక్కో శాఖలో 17 ప్యాకేజీల చొప్పున మొదటి విడతలో 13730 కిలోమీటర్ల మేర రహదారులను నిర్మించనున్నారు. ఈ ప్యాకేజీ కు సంబంధించిన సమగ్ర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు.హామ్ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, తెలంగాణలో రహదారి అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హామ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రోడ్లు-భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ సంయుక్తంగా ఈ విధానాన్ని ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. రహదారులు బాగుంటేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని, పరిశ్రమలు, పెట్టుబడులు ఆకర్షితమవుతాయని, అభివృద్ధి ఫలాలు ప్రజలకు సులభంగా చేరుతాయని ఆమె స్పష్టం చేశారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు ఆధునిక రహదారి సౌకర్యాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని




తెలిపారు. వేగంగా, నాణ్యమైన రహదారులు నిర్మించేందుకు హామ్ విధానాన్ని అవలంబిస్తున్నామని, పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తర్వాతే ఈ విధానానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు.హామ్ విధానంలో నిర్మించబోయే రహదారుల నిర్మాణ ఖర్చులో 40 శాతం ప్రభుత్వమే భరిస్తుందని, మిగిలిన మొత్తాన్ని కాంట్రాక్టర్లు సమీకరించుకోవాలని సీతక్క వివరించారు. ప్రభుత్వానికి, ప్రజలకు ఎలాంటి అదనపు భారం లేకుండా తక్కువ సమయంలోనే వేల కిలోమీటర్ల రహదారులను నిర్మించబోతున్నామని తెలిపారు. నిర్మాణం పూర్తయిన తర్వాత 15 సంవత్సరాల పాటు నిర్వహణ బాధ్యత సైతం కాంట్రాక్టర్లే చేపడతారని వెల్లడించారు. హామ్ విధానంలో పనులు చేపట్టే ఏజెన్సీలు, బ్యాంకులు, కాంట్రాక్టర్లకు ప్రజా ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. రహదారి వ్యవస్థ బలోపేతానికి హామ్ విధానం ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ, ఈ రాష్ట్రంలో రాజధాని నుంచి చివరి గ్రామం వరకు ఆధునిక రహదారులు వేయడం లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.మారుమూల గూడెంలు, తండాలు, పల్లెలకు రహదారి వ్యవస్థను బలోపేతం చేసేందుకు హామ్ ప్రాజెక్టుతో శ్రీకారం చుట్టామని, దేశానికి ఆదర్శవంతమైన రహదారి వ్యవస్థను నిర్మించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రజా ప్రభుత్వ సంకల్పమని సీతక్క అన్నారు. ఈ సంకల్పాన్ని సాకారం చేసేందుకు అందరి సహకారం అవసరమని ఆమె ఆకాంక్షించారు.

# సమాధులపైనే చెత్త పడేస్తున్నారు...


**అదిలాబాద్ :** శ్మశాన వాటికలు, డంపు యార్డులుగా మారిన దృష్టాంతం ఎక్కడా కనిపించదు. స్మశాన వాటికలో ఎక్కడైనా సమాధులే ఉంటాయి. కానీ బెల్లంపల్లిలో మాత్రం శ్మశాన వాటికలో సమాధులతో పాటుగా చెత్త కుప్పలూ ఉండ దం రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలో ఎరుగం. ఈ విచిత్ర పరిస్థితి బెల్లంపల్లి బల్దియాలో మాత్రమే తాండవిస్తోంది.మంచిర్యాల జిల్లా రెండవశ్రేణి గ్రేడ్ బెల్లంపల్లి మున్సిపాలిటీకి డంపుయార్డు కష్టాలు వీడటం లేదు. డంపుయార్డు సౌక ర్యం లేక ఎక్కడబడితే అక్కడ చెత్తను పడేస్తున్నారు. ఈ పని చేసేది ప్రజలు కాదు... అధికారుల ఆదేశం మేరకు సాక్షాత్తు మున్సిపల్ పారిశుద్ధ సిబ్బంది చేయడం గమ నార్హం. ఇలా పారిశుధ్య సిబ్బంది వ్యవహరించడానికి ప్రధాన కారణం డంపు యార్డు లేకపోవడమే.కాగా మున్సిపల్ అధికారుల్లో చిత్తశుద్ధి లోపించడమే ఇందుకు ప్రధాన కారణం అన్న విమర్శలు వారిపై ఉన్నాయి. పారిశ్రామిక ప్రాంతమైన బెల్లంపల్లి మున్సిపాలిటీలో డంపు యార్డు లేకపోవడం మరీ విడ్డూరంగా ఉందని పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో 34 వార్డులు ఉన్నాయి. కాగా వార్డుల రీత్యా మున్సిపాలిటీ గరిష్ట స్థాయిని సూచిస్తోంది.డంప్ యార్డుపై పురపాలక మండలికి ఏమాత్రం పట్టింపు కనిపించడం లేదన్న విమర్శలు సర్వత్రావ్యక్తం మవుతున్నాయి. పట్టణంలోని 34 వార్డుల్లోనూ సేకరించిన చెత్తను ఎక్కడ డంపు చేయాలో అర్థం కాని పరిస్థితిలో పారిశుద్ధ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. నిత్యం విధి నిర్వహణలో పారిశు ధ్ధ్య కార్మికులు చెత్తను ఎక్కడ వేయాలో అర్థం కాని ఆగమ్యగోచారంలో పనిచేస్తున్నా రు.చేసేదేమిలేక ప్రతినిత్యం చెత్తను పట్టణ శివారులో డంపు చేసి కార్మికులు ఊపిరి పీల్చుకునే పరిస్థితిలో ఉన్నారు. సేకరించిన చెత్తను పడేయడానికి కార్మికులు అష్ట కష్టాలు పడుతున్నారు.డంపు యార్డు సౌలభ్యం కొరవడి చెత్తను శ్మశాన వాటికల్లో పడేస్తున్నారు. కుప్పలు తెప్పలుగా చెత్తకుప్పలతో శ్మశాన వాటికలు కనుమరుగవుతున్నాయి. సమాధుల మీదనే చెత్తను పడేస్తున్నారు. ఇంక్లైన్ బస్తీ, కన్నాలబస్తీ, మార్కెట్ యార్డ్ వెనుకాల శ్మశాన వాటికలను ఇప్పటికే చెత్తతో నింపేశారు.పట్టణంలో ఇప్పటి వరకు అన్ని స్మశాన వాటికలు చెత్త కుప్పలతో నిండిపోయాయి. ఇక మిగిలింది గోల్ బంగ్లా శ్మశాన వాటికను అధికారులు గుత్త పట్టారు. పట్టణంలో సేకరించిన యావత్తు చెత్తను ట్రాలీలతో ఈ శ్మశాన వాటికలోనే డంపింగ్ చేస్తున్నారు. చెత్త కుప్ప లు పేరుకొని వర్షానికి తడిసి తీవ్ర దుర్గంధాన్ని వెదజల్లుతున్నది. గురజాలకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే చెత్తను డంపు చేసిన




చెత్త కుప్పలు పేరుకుపోయి ఉన్నాయి.రహదారి గుండా ప్రజలు దుర్వాసనను తట్టుకోలేక ముక్కు మూసుకొని వెళ్లే పరిస్థితి నెలకొంది. అధికారుల అనాలోచితం డంప్ యార్డుకు పరిష్కారం దొరకక ప్రజలకు శాపంగా మారింది. శాశ్వత పరిష్కారం వైపు అధికారులు దృష్టి పెట్టడం లేదన్న విమర్శలు ఉన్నాయి. 1987 మున్సిపల్ ఆవిర్భా వం తదనంతరం డంప్ యార్డును బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల శివారులో ఏర్పాటు చేశారు.ఈ డంప్ యార్డులో చెత్తను కాల్చివేయడంతో తద్వారా వచ్చే పొగ సమీపం లో ఉన్న కన్నాల బస్తి, మధునన్న నగర్, ఇందిరమ్మ కాలనీ, కొత్త బస్టాండ్ ఏరియా ప్రజలను ఊపిరి సలపనివ్వలేదు. అనునిత్యం పొగ మేఘాలు కాలనీలను కమ్మేసి నరకాన్ని చూపించాయి. పిల్లలు, వృద్ధులకి ప్రాణ సంకటంగా మారింది. డంపు యార్డును ఎత్తివేయాలని ప్రజలు ఆందోళనకు దిగారు. కన్నా ల బస్తి, మధునన్ననగర్, కొత్త బస్టాండ్ ప్రజ లు దినమొక గండంగా కాలం వెళ్లి తీశారు. ప్రజలు అనారోగ్యానికి గురయ్యారు. ప్రజల ఒత్తిడి మేరకు డంపు యార్డును అధికారు లు ఎత్తివేయక తప్పలేదు. ఇక అప్పటినుంచి డంప్ యార్డ్ కు అనువైన స్థలం దొరకలేదనే వంకతో కాలయాపన అవుతూనే ఉంది.అధికారుల చిత్తశుద్ధిలేమి, నిర్లక్ష్యం వెరసి బెల్లంపల్లిలో డంపు యార్డుకి ముహూర్తం రావడం లేదు. డంపు యార్డు ఏర్పాటుపై చిత్తశుద్ధి కనపరచాలని ప్రజలు కోరుతున్నా రు. బెల్లంపల్లి శివారులో విశాలమైన ప్రభు త్వ స్థలాలు కోకోలుగా ఉన్నాయి. అధికారులకు డంపు యార్డుపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఇట్టే ఫలించక మానదు. ఇకనైనా అధికారులు జాప్యం చేయకుం డా ప్రజలకు ఇబ్బంది కలగకుండా అనువైన స్థలంలో డబ్బు యార్డు ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సమాధుల్లో చెత్త కుప్ప లు నింపివేసి చేతులు దులుపుకోవడం అటుంచితే తమ జ్ఞాపక చిహ్నాలను చెత్త కుప్పలతో నింపేసి అవమానించినట్టుగా స్థానిక ప్రజలు భావిస్తున్నారు.ఈ విషయా న్ని అధికారులు పరిగణంలోకి తీసుకోవాల్సింది ఉంది. ఇప్పటివరకు వారి మనో భా వాలను గాయపరచిన విషయాన్ని మున్సిపల్ అధికారులు తమను తాము పరిశీలించుకోవాలి. ప్రజల పట్ల వారి మనో భావాల ను గౌరవించడం అధికారుల ప్రధాన విధిలో ముఖ్యమైనదిగా పలువురు వారికి గుర్తు చేస్తున్నారు

# కొంప ముంచుతున్న డేటింగ్ యాప్స్

**హైదరాబాద్ :** ప్రస్తుతం డేటింగ్ యాప్‌లు ఎక్కువగా ఉంటున్నాయి. ఇందులో తెలియని వ్యక్తులతో డేటింగ్ చేస్తుంటారు. చివరకు ఇదే కొంపముంచుతుంది. తాజాగా ఇలాంటి ఘటనే హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎల్‌జీబీటీ డేటింగ్ యాప్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఓ 65 ఏళ్ల వ్యక్తి ఓ యువకుడితో మాట్లాడాడు. మొదట్లో చాటింగ్ చేసుకునే వారు. ఆ తర్వాత ఓ హోటల్‌లో ఇద్దరు కలిశారు. వీరిద్దరూ కలిసి నగ్నంగా ఉన్న సమయంలో మరో ఇద్దరు వ్యక్తులు వీరి ఫొటోలు తీసి బెదిరించారు. 65 ఏళ్ల వ్యక్తి నుంచి డబ్బులు వసూలు చేశారు. ఎన్ని సార్లు ఇచ్చినా మళ్లీ అడగడంతో ఆ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారుప్రస్తుతం హైదరాబాద్‌లో ఇలాంటి కేసులు పెరుగుతున్నాయి. ఇలాంటి డేటింగ్ యాప్‌లో కలిసి మోసం చేస్తున్నారు. ఎక్కువగా స్వలింగసంపర్కుల మధ్య ఇలాంటివి జరుగుతున్నాయి. సాధారణంగా ఈ ఎల్‌జీబీటీ యాప్స్‌లో లెస్బియన్, గే, బైసెక్సువల్, ట్రాన్స్‌జెండర్స్ ఉంటారు. ఇందులో ఎవరైతే ధనికులు ఉంటారో వారినే టార్గెట్ చేసి మోసం చేస్తున్నారు. వీరికి ఈ యాప్స్ ద్వారా దగ్గర అయ్యి ముగ్గులోకి దించుతున్నారు. ఆ తర్వాత వారిని హోటల్స్, ఫామ్




హౌస్‌లకు పిలిచి మత్తులోకి దించి నగ్న ఫొటోలు తీస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌కి చెందిన మరో డాక్టర్‌కు కూడా ఇలానే జరిగింది. ఒక యాప్‌లో పరిచయమైన వ్యక్తితో చాటింగ్ చేశాడు. ఆ తర్వాత ఆ వ్యక్తి పిలవగానే ఒక ఫామ్‌హౌస్‌కు వెళ్లాడు. అక్కడ ఇద్దరూ మద్యం తాగారు.మద్యం మత్తులో ఉన్నప్పుడు, ఆ వ్యక్తి డాక్టర్ నగ్న ఫొటోలు తీశాడు. ఈ విషయం తెలియని డాక్టర్ అక్కడి నుంచి తిరిగి వచ్చాడు. కానీ కొన్ని రోజుల తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు డాక్టర్ నగ్న ఫోటోలను వాట్సాప్‌లో పంపి, బ్లాక్‌మెయిల్ చేయడం మొదలుపెట్టారు. భయపడిన డాక్టర్ మోసగాళ్లు అడిగిన డబ్బులు ఇచ్చారు. ఇలాంటి కేసులు ఎక్కువగా రావడంతో పోలీసులు వీరిపై నిఘా పెట్టారు. డేటింగ్స్, ట్రాన్స్ వారిని గుర్తిస్తున్నారు. మోసం చేసేవారు ముందుగా ఎల్‌జీబీటీ యాప్స్‌లో సభ్యత్వం తీసుకుంటారు. ఆ తర్వాత పలుకుబడి, డబ్బులు ఉన్న వారిని టార్గెట్ చేస్తారు. వారితో ప్రేమగా మాట్లాడి, స్నేహం చేసి మెల్లిగా తమ ఉచ్చులోకి లాగుతారు. ఇలాంటి మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. ప్రస్తుతం సోషల్ మీడియా ఎక్కువ కావడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. తెలియని వ్యక్తులను కలిసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మత్తులోకి ఎక్కించి ఆ తర్వాత చీట్ చేస్తున్నారని తెలిపారు.

## ఆధార్ అప్‌డేట్ ఉంటేనే.. ఫ్రీ జర్నీ!!

-మొదటిపేజీ తరువాయి

చేసుకోకపోవడంపై కొందరు కండక్టర్లు మహిళా ప్రయాణికులపై అసహనం? వ్యక్తం చేస్తుండడం గమనార్హం. అయితే ఆధార్ అప్‌డేట్ వ్యవహారం అనుకున్నంత ఈజీగా సాగడం లేదు. ఈ తరుణంలో ఫ్రీ టికెట్ జర్నీకి ఇబ్బందులు తప్పవా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అదే సమయంలో.. ఆధార్ అప్‌డేట్ ఉంటేనే టికెట్ అనే దానికి అధికారిక ఉత్తర్వులు ఏమైనా జారీ అయ్యాయా?.. పోనీ ఉద్యోగులకు ఏమైనా ఆదేశాలిచ్చారా? అనేదానిపై తెలంగాణ ఆర్టీసీ స్పందించాల్సి ఉంది.

**సిగ్నల్ లేదు.. పైసలియ్యండి!**

తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో క్యాష్‌లెస్ పేమెంట్‌లో భాగంగా.. ఆన్‌లైన్ పేమెంట్లను క్యూఆర్ కోడ్‌తో ప్రోత్సహిస్తోంది తెలంగాణ ఆర్టీసీ. అయితే కొందరు కండక్టర్లు ఈ విషయంలో తీవ్ర అసహనం ప్రదర్శిస్తున్నారు. ప్రయాణికులు అధికంగా ఉండడమో లేదంటే ఇతర కారణాలో తెలియదుగానీ.. సిగ్నల్ లేదని, టికెట్ మిషన్ పని చేయడం లేదని.. ఏదో ఒక కారణం చెబుతూ టికెట్‌కు క్యాష్ చెల్లించాలని కోరుతున్నారు. మరీ ముఖ్యంగా హైదరాబాద్ సిటీ బస్సుల్లో ప్రయాణికులు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

అధికారులను ప్రత్యేకంగా నియమించాలి. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలి. వరదలపై ఫిర్యాదు కోసం టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి. హైదరాబాద్‌లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా ఉండాలి. విద్యా సంస్థలకు సెలవులపై తగు చర్యలు తీసుకోవాలి. ఐటీ ఉద్యోగులు ఇంటి నుంచి పనిచేసేలా అప్రమత్తం చేయాలి. వీలైనంత వరకు ప్రజలు రహదారులపైకి రాకుండా చూడాలి. ప్రాణ, ఆస్తి, పశుసంపద నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి"అని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## తెలంగాణ ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై దృష్టి

-మొదటిపేజీ తరువాయి

పెన్షన్లు, శత్రు ఆస్తుల ఆర్థికీకరణ, శరణార్థుల పునరావాసలపై అధికారులు కేంద్ర మంత్రికి సమగ్ర నివేదిక అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈ నెలాఖరులోపు పరిష్కరించాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు.

దేశవ్యాప్తంగా 12,800 శత్రు ఆస్తులున్నాయని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని తెలిపారు. ఎనిమీ ప్రాపర్టీస్ వేలం ద్వారా సర్కార్‌కు రూ.107 కోట్ల ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను బండి సంజయ్ అభినందించారు. ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, శత్రు ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న శత్రు ఆస్తుల(ఎనిమీ ప్రాపర్టీస్) సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని ఆయన చెప్పుకొచ్చారు.

## బీసీ గర్జన సభను మరోసారి వాయిదా

-మొదటిపేజీ తరువాయి

ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ఈ ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించిందని వివరించారు. ఈ క్రమంలో ఈ కథన భేరి సభను వాయిదా వేసినట్లు తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ కథనభేరి సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి.. ప్రకటిస్తామని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు గమనించాలని సూచించారు. అసలు అయితే ఆగస్ట్ 8వ తేదీన కరీంనగర్ వేదికగా ఈ కథన భేరీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తొలుత నిర్ణయించింది. కానీ ఎందుకో.. ఈ సభను ఆగస్ట్ 14వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించింది. కానీ భారీ వర్షాల నేపథ్యంలో ఈ సభను మరోసారి వాయిదా వేశారు. ఈ సభ ఏర్పాటుపై వాయిదాల పర్వం కొనసాగడానికి వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయనే ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో బలంగా సాగుతోంది.

## రాజగోపాలరెడ్డి పదవికి అడ్డుకుంటున్నెదవరు..

**నల్గొండ :** కాంగ్రెస్ అధిష్ఠానం నాకిచ్చిన మంత్రిపదవి హామీని అమలుచేయకుండా రాష్ట్ర ముఖ్యనేతలు అడ్డుకుంటూ, అవమానిస్తున్నారు. వాస్తవాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా ద్వారా ప్రజలకు వివరించినందుకు ధన్యవాదాలు' అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని.. ప్రజలకిచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ అమలు చేయాలని కోరారు.అవినీతిరహిత పాలన అందించాలం టూ సోమవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన మాట నిజమేనని డిప్యూ టీ సీఎం భట్టి విక్రమార్క ఓ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్న అం శంపై రాజగోపాల్‌రెడ్డి స్పందించారు. తనకు మంత్రి పదవి రాకుండా కొందరు నేతలు అడ్డుకుంటున్నారనే వాస్తవాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బయటపెట్టారని తెలిపారు.తెలంగాణ సమాజ ఆకాంక్షలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని తాను ఆశిస్తున్నట్టు రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. గత కొన్నిరోజులుగా రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవి అంశం తెలంగాణ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన పలుమార్లు విమర్శలు కూడా చేశారు.

**పార్టీ వేటు తప్పదా**

మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి బిగ్ షాక్ తగిలింది. సీఎం రేవంత్‌రెడ్డిని పదేపదే టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్న రాజగోపాల్ రెడ్డిని పార్టీలో నుంచి పంపేందుకు రంగం సిద్ధం అయినట్లుగా తెలుస్తోంది. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అంశాలతో పాటుగా ప్రధానంగా రాజగోపాల్ వ్యవహారంపై సీఎం చర్చించినట్లుగా తెలుస్తోంది. రాజగోపాల్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకునే ప్లాన్‌లో అధిష్టానం ఉన్నట్లు సమాచారం.అటు సీఎం రేవంత్‌రెడ్డిపై కోమటిరెడ్డి బహిరంగంగా చేసిన విమర్శలపై పార్టీ హైకమాండ్‌కు కూడా నివేదికలు వెళ్లాయి. ఏఐసీసీ కూడా ఈ విషయంపై ఆరా తీసినట్లు తెలుస్తోంది.పార్టీ అంతర్గత వ్యవహారాలను బహిరంగంగా చర్చించడం సరికాదని క్రమశిక్షణ కమిటీ భావిస్తోంది. పార్టీకి నష్టం జరగకుండా ఈ అంశాన్ని సామరస్యంగా పరిష్కరించుకోవాలని అధిష్టానం చూస్తున్నట్లు సమాచారం. అయితే రాజగోపాల్ రెడ్డిపై క్రమశిక్షణ కమిటి వేటు వేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక తనకు మంత్రి పదవి రాకపోవడంపై రాజగోపాల్ రెడ్డి అసంతృప్తిగా ఉన్నారని, అందుకే సొంత పార్టీ నేతలపై విమర్శలు చేస్తున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హైదరాబాద్ వచ్చినప్పుడు రాజగోపాల్ రెడ్డి ఆయనతో భేటీ అయ్యారు. ఈ భేటీ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఇప్పటికే ఎంపీ మల్లు రవి కూడా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో చేరేటప్పుడు తనకు మంత్రి పదవి ఇస్తామని పార్టీ నాయకత్వం హామీ ఇచ్చిందని, అయితే ఆ హామీని రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకుంటున్నారని రాజగోపాల్‌రెడ్డి ఆరోపిస్తున్నారు. ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా హైకమాండ్ రాజగోపాల్ రెడ్డికి పదవిపై హామీ ఇచ్చిన మాట వాస్తవేమేనని కానీ అది కేబినెట్ కూర్పులో కుదరలేదన్నారు. దీనిపై రాజగోపాల్ రెడ్డి డిప్యూటీ సీఎంకు ధన్యవాదాలు తెలుపుతూ ట్వీట్ చేశారు.సీఎం రేవంత్‌రెడ్డి పదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని చేసిన వ్యాఖ్యలను రాజగోపాల్ రెడ్డి బహిరంగంగా ఖండించారు. ముఖ్యమంత్రి ఎవరు అనేది పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందని, ఇలాంటి వ్యాఖ్యలు పార్టీ విధానాలకు విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు.

# రోడ్డుపై బాధ్యతగా వాహనాలు నడపాలి







## బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

**మందమర్రి,ఆగస్టు12(సూర్యరేఖ)** గత సంవత్సరం కంటే ఈ ఏడాది రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడమే ప్రధాన లక్ష్యమని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ స్పష్టం చేశారు.రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించడం ద్వారానే ఇది సాధ్యమని ఆయన డ్రైవర్లకు సూచించారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా డిఐజి,మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ల ఆదేశాల మేరకు మందమర్రి టోల్ ప్లాజా సమీపంలో జరిగిన డ్రైవర్ల అవగాహన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.మందమర్రి సర్కిల్ పరిధిలోని మందమర్రి రామకృష్ణాపూర్ కాసిపేట దేవాపూర్ పోలీసుస్టేషన్ల పరిధిలో పనిచేస్తున్న ఆటో,స్కూల్ బస్సు ట్రాక్టర్ లారీ డ్రైవర్ల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సదస్సులో ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ..ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా కొన్ని ముఖ్యమైన నిబంధనలను పాటించాలని సూచించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు వాహనం మంచి స్థితిలో ఉందో లేదో చూసుకోవాలి,అలాగే ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి ముఖ్యంగా బైక్ నడిపేవారు హెల్మెట్‌ను,కారు నడిపేవారు సీట్ బెల్ట్‌ను తప్పనిసరిగా ధరించాలన్నారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదు,అతివేగంగా వెళ్ళకూడదు,డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడటం వాడటం మానుకోవాలని ఆయన గట్టిగా హెచ్చరించారు. పోలీసుశాఖ రోడ్డు భద్రత కోసం తీసుకుంటున్న కఠిన చర్యలను ఏసీపీ వివరించారు. డ్రైవర్లు సహకరించినప్పుడే ప్రమాదాల సంఖ్యను పూర్తిగా తగ్గించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ కే.శశిధర్ రెడ్డి,సర్కిల్ ఎస్సైలు జాతీయ రహదారి అధికారులు పోలీసు సిబ్బంది,పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

# చిన్నారుల అశ్లీల వీడియోల కేసులో ఇద్దరి అరెస్ట్





## మందమర్రి పోలీసుల హెచ్చరిక

**మందమర్రి,ఆగస్టు12(సూర్య రేఖ)**చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన ఇన్‌స్టాగ్రామ్ ఫేస్‌బుక్‌లలో షేర్ చేసిన కేసులో మందమర్రికి చెందిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు.ఇటువంటి చర్యలపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ నిఘా ఉంచి,కఠిన చర్యలు తీసుకుంటుందని పోలీసులు హెచ్చరించారు. జాతీయ సంస్థ నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లోయిటెడ్ చిల్డ్రన్ ఎన్ సిఎంఈసి అందించిన సమాచారం ఆధారంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ ఈ కేసును మందమర్రి పోలీసులకు అప్పగించింది. దీనిపై స్పందించిన మందమర్రి ఎస్సై రాజశేఖర్ సైబర్ చట్టం కింద రెండు కేసులు నమోదు చేశారు.అనంతరం మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.శశిధర్ రెడ్డి దర్యాప్తు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా మీడియాకు వివరాలు వెల్లడించిన ఇన్‌స్పెక్టర్ కె.శశిధర్ రెడ్డి నాలుగు గోడల మధ్య కూర్చుని తమ మొబైల్స్‌లో చిన్నారుల అశ్లీల వీడియోలు లేదా ఫోటోలు చూసినా ఇతరులకు పంపినా ఎవరికీ తెలియదనే భ్రమలో చాలామంది ఉంటున్నారు. కానీ,వారికి తెలియకుండానే వారు నేరస్తులుగా మారుతున్నారు.తెలిసి చేసినా తెలియక చేసినా చట్టం దృష్టిలో ఇటువంటి చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయి అని స్పష్టం చేశారు.ఇంటర్‌నెట్‌లో చిన్నారుల అశ్లీలతను వెతకడం,షేర్ చేయడం,ఫార్వర్డ్ చేయడం ప్రచారం చేయడం అత్యంత తీవ్రమైన నేరాలు ఇటువంటి చర్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరిపైనా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ సైబర్ పెట్రోలింగ్ ద్వారా నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు. సమాజంలో చిన్నారుల రక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని,సామాజిక మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అశ్లీల విషయాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# రేషన్ కార్డులు పంపిణీ

**గ్రామ అధ్యక్షుడు గడిల నగేష్**



**రామాయంపేట,ఆగస్టు12(సూర్యరేఖ)** రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీ కనీసం నిరుపేదలకు రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మరి రమేష్ చారి అన్నారు. రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో మంగళవారం కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా మంజూరైన 50 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందజేశారు.గ్రామానికి చెందిన 150 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డు జాబితాలో చేర్పించినట్లు వారు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్,గ్రామ ఉపాధ్యక్షులు బాలయ్య,ప్రధాన కార్యదర్శి మద్దూరి సిద్ధరాములు,కాంగ్రెస్ నాయకులు సిద్ధిరాములు మహేందర్ రెడ్డి ఎల్లం కిష్టయ్య సంజీవులు రాకేష్ కమల్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ రాష్ట్ర నాల్గవ మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ



**రామాయంపేట,ఆగస్టు12(సూర్య రేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభల గోడపత్రికను ఏఐటీయూసీ మెదక్ జిల్లా కమిటీ కార్యదర్శి అయ్యవారి లక్ష్మణ్,నాలం బాలగౌడ్ ల ఆధ్వర్యంలో మంగళవారం భవన నిర్మాణ కార్మికుల అడ్డవద్ద సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి మహమ్మద్ ఖదీర్ అధ్యక్షతన గోడ పత్రిక పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ సభ్యుడు మహమ్మద్ అజారుద్దీన్ జలగడుగుల గంగారం మహమ్మద్ నవాజ్ మహమ్మద్ ఫిరోజ్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ. భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26 వ తేదీన కాన్ పూర్ లో,ఆవిర్భవించి దేశ సంపూర్ణ స్వాతంత్రం కోసం తీర్మానం చేసిన మొదటి రాజకీయ పార్టీగా చరిత్రను సృష్టించిందని ఆయన తెలిపారు.స్వాతంత్ర సాధనకై త్యాగాలతో కూడిన అనేక పోరాటాలు చేసి స్వాతంత్రం కొరకు పోరాటానికి పిలుపునిచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి మహమ్మద్ ఖదీర్,ఏఐటీయూసీ మెదక్ జిల్లా కమిటీ కార్యదర్శి అయ్యవారు లక్ష్మణ్,నాలం బాల గౌడ్,సిపిఐ పార్టీ సభ్యుడు మహమ్మద్ అజారుద్దీన్,జలగడుగుల గంగారం నవాజ్ ఫెరోజ్, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల్లో ఆహార పదార్థాలు సరఫరా చేయడానికి టెండర్ల ఆహ్వానం

**రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్**

**రంగారెడ్డి జిల్లా,ఆగస్టు12(సూర్యరేఖ)** రంగారెడ్డి జిల్లాలోని 54 గురుకుల పాఠశాలలో నిత్యవసర సరుకులు కూరగాయలు పండ్లు చికెన్, మటన్ ఇతర సరఫరా చేయడానికి గాను,కేటగరింగ్ సర్వీస్ కోసం ఈ నెల 7వ తేదీన ప్రకటన ఇవ్వడం జరిగిందని రంగారెడ్డి జిల్లా కొనుగోలు కమిటీ అడిషనల్ కలెక్టర్ తెలిపారు.అర్హులైన టెండర్ దారులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పేరున రూ.2 వేలు డీడీ తీసుకొని మహేశ్వరం గేటు వద్ద ఉన్న బీసీ గురుకుల పాఠశాలలో టెండర్ షెడ్యూల్ ను పొందవచ్చని అడిషనల్ కలెక్టర్ తెలిపారు.ఈ నెల 20వ తేదీన టెండర్ ఫారాలు సమర్పించవచ్చని మహిళా సమాఖ్యలు కూడా టెండర్ లో పాల్గొనవచ్చని జిల్లా నోడల్ ఆఫీసర్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి చేయూత..

**రూ.95 వేలతో గ్రిల్స్ ఏర్పాటు..**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లలిత్ వర్రీ**



**రాజేంద్రనగర్,ఆగస్టు12(సూర్యరేఖ)** ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లలిత్ వర్రీ చేయూతనందించారు. పాఠశాలలో పలు సౌకర్యాలు, వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన లలిత్ వర్రీ రూ.95 వేలతో తరగతి గదుల డోర్లకు గ్రిల్స్ ఏర్పాటు చేయించారు.పాఠశాల తరగతి గదిలో విద్యార్థులకు అవసరమయ్యే విలువైన స్క్రీన్,లు ఉన్నాయి. వాటికి భద్రత లేకపోవడాన్ని గుర్తించిన లలిత్ తన సొంత నిధులతో తరగతి గదులకు గ్రిల్స్ ను ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా లలిత్ వర్రీ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు, గురువులకు,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పిల్లలపై శ్రద్ధ వహించి చదువులో రాణించే ప్రోత్సహించాలని అన్నారు.భవిష్యత్తులో పాఠశాలకు కావలసిన మరిన్ని సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.పాఠశాల అభివృద్ధికి పెద్ద మనసుతో సహకరించిన లలిత్,ను ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యా యుల బృందం అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉమామహే శ్వరి, నయీమ్ గొడుగు సంజీవ,నరసింహ,రాధాకృష్ణ, శ్రీకాంత్ ముదిరాజ్ రవి శంకర్ నిఖిల్,మనోహర్, గడ్డం శివలింగం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత



**రామగుండం,ఆగస్టు12(సూర్య రేఖ):** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు వదలరా సోదర వ్యసనాలకు లోను కాకు అనే నినాదంతో సోదర బంధం రాఖీల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రామగుండం ఎస్సై జి.సంధ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ బి.స్వర్ణలత మాట్లాడుతూ. నేటి యువత తమ వంతు బాధ్యతగా డ్రగ్స్ రహిత సమాజాన్ని కొరకు కృషి చేయాలని సూచించారు.అదే విధంగా జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్‌దయా అరుణ మాట్లాడుతూ..మహిళల హక్కులు,అంగన్వాడీ సేవలు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు,సఖి సేవలు,టోల్ ఫ్రీ నెంబర్స్,ఉన్నత విద్యా,లింగ వివక్షత,పోక్సో చట్టం,బాల సదనం సేవలు తదితర అంశాల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.మోహన్,అధ్యాపక బృందం,పోలీసు సిబ్బంది,డి-అడిక్షన్ ఇంచార్జ్ కిరణ్,సిబ్బంది,ఐసిపిఎస్ శ్రీనివాస్,సతీష్,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ.13.3 కోట్లు విలువైన హైడ్రోఫోనిక్ గంజాయి పట్టివేత..



**శంషాబాద్,ఆగస్టు12(సూర్యరేఖ)** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా గంజాయి పట్టుబడింది.ఓ ప్రయాణికురాలి వద్ద నుంచి రూ.13.3 కోట్లు విలువైన హైడ్రోఫోనిక్ గంజాయిని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం విమానాశ్రయంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు.ఈ క్రమంలో బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికురాలి వద్ద హైడ్రోఫోనిక్ గంజాయిని గుర్తించి సీజ్ చేశారు. గంజాయిని తరలిస్తున్న సదరు మహిళను అదుపులోకి తీసుకున్నారు.అనంతరం నిందితురాలిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.పట్టుబడిన గంజాయి విలువ దాదాపు రూ.13.3 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు.గత నెల 30న కూడా బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ మహిళ వద్ద రూ.40 కోట్లు విలువ చేసే హైడ్రోఫోనిక్ గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ఎస్సీ శ్రీరామ్ మోహన్**

**మార్కండేయనగర్ లో విద్యుత్ బస్తీ బాట**



**రాజేంద్రనగర్,ఆగస్టు12(సూర్యరేఖ)** విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యమని విద్యుత్ శాఖ ఎస్సీ శ్రీరామ్ మోహన్ అన్నారు.విద్యుత్ బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయనగర్ బాబుల్ రెడ్డినగర్ లో ఎస్సీ శ్రీరామ్ మోహన్ డిఈ.రత్నాకర్ రావు,ఇతర విద్యుత్ అధికారులతో కలిసి బస్తీలలో పర్యటించారు.ఈ సందర్భంగా విద్యుత్ సరఫరాలో ఏమైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విద్యుత్ శాఖ ఎస్సి శ్రీరామ్ మోహన్ సూచించారు.రోడ్లపై వంగిపోయిన స్తంభాలను సరిచేయాలన్నారు. వదులుగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలని అధికారులకు ఆదేశించారు.ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచె వేయాలని అధికారులకు ఆదేశించారు.తమ దృష్టికి వచ్చిన విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు.అనంతరం వర్షాకాలంలో ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిఈ లైన్స్ చంద్రశేఖర్,గగన్ పహాడ్ ఏడిఈ ఈశ్వర్ ప్రసాద్, ఏఈ సుధాకర్ లైన్ మెన్ మణిరాం,మొయినుద్దీన్, ఆయాజ్ నిమ్మతుల్లా,శ్రీకాంత్,మైలార్ దేవుపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్, మార్కండేయ నగర్ కాలనీ అధ్యక్షుడు విడెం రమేష్ కోట పవన్,యాదగిరిభాస్కర్,విజయ్ యాదవ్, రాములు రమేష్,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ ని సన్మానించిన కమ్యూనిస్టు నాయకులు..



**బెల్లంపల్లి,ఆగస్టు12(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన మనోజ్ ని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బెల్లంపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్ పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్,పట్టణ కార్యవర్గ సభ్యులు రత్నం రాజం, మహేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ పోలీస్ స్టేషన్ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన కె.భాస్కర్




**ఉప్పల్,ఆగస్టు12 (సూర్యరేఖ)** ఉప్పల్ పోలీస్ స్టేషన్ (నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్) సి.ఐ.గా భాస్కరను నియమిస్తూ రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.గతంలో ఇక్కడ పని చేసిన ఎలక్షన్ రెడ్డిని కమిషనర్ కార్యాలయానికి అటాచ్ చేసిన విషయం విధితమే..మంగళవారం నూతన సిఐగా భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ...శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని వెల్లడించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తనకు తెలియజేయాలని అన్నారు.సిఐ బాధ్యతలు చేపట్టిన భాస్కర్ గతంలో నల్గొండ జిల్లా బాలానగర్ సి.ఐ.గా పని చేశారు.సీఐ గా బాధ్యతలు స్వీకరించిన భాస్కర్ ను పోలీస్ స్టేషన్ డిఐ.రామలింగారెడ్డి,ఎస్.ఐ.లు సిబ్బంది కలిసి అభినందనలు తెలియజేశారు.

## ధ్యానం ద్వారా మార్పును ఆహ్వానించేందుకు సమయం



**అందోల్,ఆగస్టు12(సూర్యరేఖ)** గత కొంతకాలంగా శాస్త్రవేత్తలు,జ్యోతిష్య నిపుణులు మరియు ఆధ్యాత్మికవేత్తలు చెబుతున్న దాని ప్రకారం భూమి ఒక అద్భుతమైన కాస్మిక్ సైకిల్‌ను పూర్తి చేస్తోంది. భూమి మరియు సూర్యుని మాగ్నెటిక్ పోల్స్‌లో మార్పులు,సోలార్ ఫ్లేర్‌లు,గ్రహ కూటములు వంటి ఖగోళీయ సంఘటనలు దీన్ని సూచిస్తున్నాయి.ఈ తరహా గ్రహ అమరికలు గతంలో సంస్కృతుల పునర్నిర్మాణం,శాస్త్రీయ ఆవిష్కరణలు వంటి చారిత్రక మార్పులకు కారణమయ్యాయని నిపుణులు అంటున్నారు.ఈ సంవత్సరం ఆగస్టులో మరోసారి అలాంటి మూడు ప్రధాన ఖగోళ చక్రాలుకాస్మిక్,గెలాక్సీ,సోలార్ సైకిల్స్ అమరికలు ఒకేసారి శక్తివంతంగా రానున్నాయి. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని 12:21అసెన్షన్ పోర్టల్ ఆక్టివేషన్ సామూహిక ధ్యానం ద్వారా భూమిపై శుభ మార్పులను ఆహ్వానించడానికి స్కూల్ ఆఫ్ అసెన్షన్ ఫౌండర్ శ్రీలక్ష్మి దుగ్గిరాల పిలుపుఇచ్చారు.ఈ ధ్యాన కార్యక్రమానికి మతపరమైన సంబంధం లేదు. ధ్యాన అనుభవం అవసరం లేదు.కేవలం 20 నిమిషాలు విజువలైజేషన్ చేయగలిగితే చాలు ఆగస్టు 12వ తేదీ ఉదయం 11:00 గంటల నుంచి 11:20 వరకుబీ ఆగస్టు18వ తేదీ మధ్యాహ్నం12:55 గంటల నుంచి 01:15 వరకు మరియు ఆగస్టు 21వ తేదీ మధ్యాహ్నం 02:32 నుంచి 02:52 వరకు. శక్తివంతమైన సంకల్పం సామూహిక విజువలైజేషన్ ద్వారా సమాజ శ్రేయస్సు సాధ్యం.

**ప్రజలకు విజ్ఞప్తి..**

ఈ మార్పులో మీరందరు భాగస్వాములమవ్వాలన్న కోరుకుంటున్నాం.ఇందుకు సంబంధించిన సమాచారం వివరాలు ఇలా ఉన్నాయి.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం







**రాజేంద్రనగర్,ఆగస్టు12(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.పద్మశ్రీ ఎస్సార్ రంగనాథన్ 133వ జయంతిని పురస్కరించుకొని జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవాన్ని నిర్వహించారు. రాజేంద్రనగర్ లోని నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు,నాలెడ్జ్ మేనేజ్మెంట్ సిబ్బంది హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ముందుగా యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ వివేకవర్ధన్ జాతీయ గ్రంథపాలకుల దినోత్సవ ప్రాధాన్యత గురించి వివరించారు.నాలెడ్జ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందుతున్న వివిధ సేవలను ఆయన వివరించారు.యూనివర్సిటీ లైబ్రరీ సేవలు గురించి విద్యార్థులు ఈ సందర్భంగా పంచుకున్నారు.డిజిటల్ మాధ్యమాలు ఎన్ని అందుబాటులోకి వచ్చిన గ్రంథాలయాల యొక్క ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని యూనివర్సిటీ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ ఝాన్సీ అన్నారు.గ్రంథాలయ సేవలను విద్యార్థులంతా విరివిగా వినియోగించుకోవాలని సూచించారు.అసిస్టెంట్ ప్రొఫెసర్ లైబ్రరీ సైన్స్ డాక్టర్ ఎన్.పి రవికుమార్ వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు డాక్టర్ బలరాం,డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి,డాక్టర్ ఈశ్వరి,డాక్టర్ శశికళతో పాటు,విద్యార్థులు లైబ్రరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బలవంతపు భూసేకరణ ఆపండి..

**29వ రోజుకు చేరుకున్న భూనిర్వాసితుల దీక్ష..**

**కానుకుర్తి రైతులు**




**నారాయణపేట,ఆగస్టు12(సూర్యరేఖ)** కొడంగల్‌నారాయణపేట ఎత్తిపోతల పతకంలో భాగంగా భూములు కోల్పోతున్న భూనిర్వాసితుల దీక్ష 29వ రోజుకు చేరుకున్నది.దీక్షలో కానుకుర్తి గ్రామానికి చెందిన రైతులు ఈ సందర్భంగా మాట్లాడుతూ...బలవంతపు భూసేకరణ ఆపాలని, రైతులకు న్యాయమైన పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం ప్రకటించాలని నిర్వాసితుల కమిటీ అధ్యక్షులు మచ్చేందర్ తెలిపారు. ఎత్తిపోతల పథకానికి బలవంతంగా భూసేకరణ చేయవద్దన్నారు.2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎత్తిపోతల వల్ల భూముల కోల్పోతున్న రైతులకు మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించిన తర్వాతనే,భూసేకరణ చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో భీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఎం. ఆశప్ప.యు.అశోక్, దానప్ప అన్వర్,చంద్రశేఖర్,బి.అశోక్,జైపాల్ గౌడ్ రాములు వెంకటప్ప మాశప్ప అబ్దుల్ వహీద్,చాకలి నర్సప్ప హైమత్ హన్మయ్యగౌడ్ నర్సిరెడ్డి,తదితరలు పాల్గొనారు.

## తెలంగాణ జాగృతికి బీసీని ప్రెసిడెంట్ ను చేసి కవిత చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి..

**బండారి రాధిక డిమాండ్.**



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు12(సూర్యరేఖ)** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తానని ప్రకటించగా,భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ మెంబర్ బండారి రాధిక ఆమె చిత్తశుద్ధిని ప్రశ్నిస్తున్నారు.ఈ సందర్భముగా బండారి రాధిక మాట్లాడుతూ. తెలంగాణ జాగృతికి బీసీని ప్రెసిడెంట్ ను చేసి జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కవిత తన నాయకత్వంలో నడుస్తున్న తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్ష పదవిని ఒక బీసీ నాయకుడికో,నాయకురాలికో ఇవ్వాలని కోరారు.బీసీ రిజర్వేషన్ల సాధన కోసం దీక్షలు,సమావేశాలు నిర్వహిస్తున్న కవిత,బీజేపీపై తీవ్ర విమర్శలు చేస్తూ బీజేపీ,బీసీలను మోసం చేయాలని చూస్తోందని ఆరోపించారని రాధికా ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీల పట్ల మీకు నిజమైన ప్రేమ ఉంటే,ఆ మాటలను ఆచరణలో చూపించండి అని డిమాండ్ చేశారు.దీనిలో భాగంగా,కవిత అధ్యక్షురాలిగా ఉన్న 'తెలంగాణ జాగృతి' సంస్థకు ఒక బీసీ నేతను అధ్యక్షుడిగా నియమించాలని ఆమె సవాల్ విసిరారు.బీసీలకు పెద్దపీట వేయాలన్న చిత్తశుద్ధిని ముందు తమ సొంత సంస్థలోనే కవిత నిరూపించుకోవాలని బండారి రాధిక సూచించారు.

## బెల్లంపల్లి వన్ టౌన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేసిన సీఐ శ్రీనివాస్..



**బెల్లంపల్లి,ఆగస్టు12(సూర్యరేఖ)**బెల్లంపల్లి టౌన్ లో పోలీసు ఉన్నతాధికారుల సూచనల మేరకు స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బెల్లంపల్లి పట్టణ పరిధిలో వన్ టౌన్ సిఐ శ్రీనివాస్ పోలీసు నాకాబందీని కాంటా చౌరస్తా,ఓల్డ్ బస్టాండ్ కన్నాల బస్తీలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ రహదారి పనులపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశం..**
**ఫలించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ..**
**సీఎం,మంత్రికి ధన్యవాదాలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్,ఆగస్టు12 (సూర్యరేఖ)** ఉప్పల్ లో ప్రధాన రోడ్డు సమస్య పరిష్కారం కానుంది.గుంతలు పడ్డ రహదారితో ప్రజల ఇబ్బందులు తొలగిపోనున్నాయి. రోడ్డు నిర్మాణం, అభివృద్ధి మరమ్మతు పనుల విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ గా తీసుకోవడంతో ఈ సమస్యకు పరిష్కారం లభించింది.బుధవారం నుంచే రోడ్డు పనులను సమన్వయంతో చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ఆర్ అండ్ బి,జీహెచ్ఎంసి అధికారులను సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు ఆదేశించారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ రోడ్ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే.వీరిద్దరూ కూడా సానుకూలంగా స్పందించారు. పరమేశ్వర్‌రెడ్డి సోమవారం ఈ రోడ్డును జీహెచ్ఎంసీకి అప్పగించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరడంతో సానుకూలంగా స్పందించిన విషయం తెలిసిందే. మంత్రి వెంకటరెడ్డి ఆదేశాలతో జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ రహదారిని నిర్మించేందుకు ఒకే చెప్పారు.మంగళవారం పరమేశ్వర్‌రెడ్డి ఆర్ అండ్ బీ చీఫ్ ధర్మారెడ్డిని సైతం కలిసి ఉప్పల్ రోడ్డు విషయాన్ని వివరించారు. ఎలివేటెడ్ కారిడార్‌తో సంబంధం లేకుండా రోడ్డు నిర్మాణం అభివృద్ధి,మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని కోరారు.దీంతో ధర్మారెడ్డి సైతం పనులను చేపట్టేందుకు ఒకే చెప్పారు.

**ఉప్పల్ రహదారి అసలు నేపథ్యం ఇది..**

ఉప్పల్ -నారపల్లి మధ్యలో చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులతో ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి అధ్వాన్నంగా మారింది.వర్షాకాలంలో వరద బురద..వేసవిలో దుమ్ము చెలరేగుతుంది. ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి నేషనల్ హైవేస్,ఆర్ అండ్ బీ కంట్రోల్‌లో ఉంది.ఏదైనా రోడ్డు అభివృద్ధి,మరమ్మతు పనులనే ఈ రెండు విభాగాలే చేపట్టాలి.ఉప్పల్‌లో ఈ రెండు విభాగాలు ఎలాంటి పనులను చేపట్టకపోవడంతో రహదారి పరిస్థితి దుర్భరంగా ఉంది.ఇదే విషయాన్ని ముందుగా పరమేశ్వర్‌రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఆర్ అండ్ బీ,నేషనల్ హైవేస్ నుంచి ఎన్ఓసీ తీసుకొని ఈ పనులను జీహెచ్ఎంసీకి అప్పగించాలని కోరారు.మంత్రి సానుకూలంగా స్పందించడమే కాకుండా వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు,ఆర్ అండ్ బీ ఉన్నతాధికారి ధర్మారెడ్డికి మంత్రి ఇదే విషయాన్ని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించడంతో ప్రభుత్వ యంత్రాంగం కదిలింది.పరమేశ్వర్‌రెడ్డి చూపిన చిన్న చొరవతో లక్షలాది మంది కష్టాలు తీరనున్నాయి.ఇలాంటి పరిస్థితిలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి చేసిన కృషి ఫలించింది.

## కియో రెఫెరీ కమిషన్ మెంబర్ గా షిహన్ సైయ్యద్ ఇఫ్త్కార్ హుస్సేన్ నియామకం..




**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు12 (సూర్యరేఖ)** తెలంగాణా రాష్ట్రం నుండి కరాటే ఇండియా ఆర్గనైజషన్ కియో షిహన్ సైయ్యద్ ఇఫ్త్కార్ హుస్సేన్ ను రెఫెరీ మెంబెర్ గా నియమించింది.ఈ మేరకు మంగళవారం న్యూ ఢిల్లీలోని తల్కటోర స్టేడియంలో కియో ద్వారా ప్రతినిధి హ్యాంషి భరత్ శర్మ ద్వారా షిహన్ సయ్యద్ ఇఫ్త్కార్ హుస్సేన్ చేతుల బ్యాచ్ అందుకున్నారు.అనంతరం ఇఫ్త్కార్ హుస్సేన్ చరవాణిలో మాట్లాడుతూ. తనపై గల నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సగౌరవంగా నిర్వహిస్తానని అన్నారు.ఈ సందర్భంగా కియో కార్యదర్శి సంజీవి కుమార్ ఝాంగ్ర, టీ.ఎస్.కె.డి.ఏ అధ్యక్షులు బి.మహేశ్ గౌడ్,లకు అయన ధన్యవాదాలు తెలిపారు.

## రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు హౌస్ అరెస్ట్



**ఉప్పల్,ఆగస్టు12 (సూర్యరేఖ)** బంజారాహిల్స్ పెద్దమ్మ గుడి అక్రమ కూల్చివేతకు నిరసనగా మహిళా సంఘాలు"చలో పెద్దమ్మ గుడి" సామూహిక కుంకుమార్చన కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. మంగళవారం తెల్లవారుజామున కార్పొరేటర్ ను హౌస్ అరెస్ట్ చేశారు. కుంకుమార్చన కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు చర్యగా రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు,ను ఉప్పల్ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.ఈ చర్యపై మహిళా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. మూడు దశాబ్దాల కాలంగా జూబ్లీహిల్స్ లో ఉన్న పెద్దమ్మ గుడిని ప్రభుత్వం కూల్చివేయడం హిందువుల మనోభావాల్ని దెబ్బతీయడమేనన్నారు.

## ఏబీవీపీ నాయకుల ముందస్తు అరెస్టులు..





**నిజాంపేట,ఆగస్టు12(సూర్యరేఖ)** ఏబీవీపీ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం దారుణం అని ఏబీవీపీ రాష్ట్ర నాయకులుబండారి ప్రశాంత్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఏబీవీపీ ఎలాంటి కార్యక్రమానికి పిలుపునివ్వకుండా పోలీసులు అర్ధరాత్రి నుండి ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు చేయడం సిగ్గుచేటు అని.ఈ అక్రమ అరెస్టులకు కేసులకు భయపడి లేదని విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టుకు రాష్ట్ర ఏబీవీపీ పక్షాన ఖండిస్తున్నామన్నారు.

## ఈనెల 18 నుంచి లైసెన్స్ డ్ సర్వేయర్ల రెండో బ్యాచ్ శిక్షణ..

**నారాయణపేట,ఆగస్టు12(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాలో లైసెన్స్ డ్ సర్వేయర్ల రెండో బ్యాచ్ శిక్షణను ఈ నెల18 నుంచి నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను,జిల్లా సర్వే అధికారి గిరిధర్,లు మంగళవారం ఓసంయుక్త ప్రకటనలో తెలిపారు. శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులు తమఒరిజినల్ ధృవ పత్రాలతో పాటు ఒక జిరాక్స్ సెట్,ప్రభుత్వ సివిల్ సర్జన్ ద్వారా ఫిట్నెస్ సర్టిఫికెట్ తో నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపుదారి వద్దగల వృత్తినైపుణ్య శిక్షణా(స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్)కు ఈ నెల18 న ఉదయం11గంటల వరకు చేరుకోవాలని జిల్లా సర్వేయర్ గిరిధర్ తెలిపారు.

# ఘనంగా ముగిసిన శ్రీశ్రీశ్రీ రాఘవేంద్ర స్వామి354వ ఆరాధన ఉత్సవాలు





**ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,ఆగస్టు12(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ గణేష్ నగర్ లోని రాఘవేంద్ర స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ రాఘవేంద్రస్వామి 354వ ఆరాధన ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆ స్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాలేరు జై.నవీన్,బోసాని పవన్ కుమార్,మాజీ కౌన్సిలర్ కైలాష్ పతిగౌడ్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వేగవంతంగా ఏర్పాట్లు





**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు12(సూర్యరేఖ)** గోల్కొండ కోటలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. కార్యక్రంలో భాగంగా జిల్లా కలెక్టర్ హరిచందన పోలీసు ఉన్నతాధికారులు కోటను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.భద్రతా చర్యల్లో భాగంగా డాగ్ స్క్వాడ్ తో ముమ్మర తనిఖీలు చేపట్టి,వేడుకల కోసం రిహార్సల్స్ నిర్వహించారు.

# వ్యక్తిగత పరిశుభ్రత పాటించినట్లయితే ఏలాంటి రోగాలు దరిచేరవు





**పశువులకు వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి..**
**నిజాంపేట,కల్వకుంట గ్రామాలలో ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**నిజాంపేట,ఆగస్టు12(సూర్యరేఖ)**ఈ వర్షకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తిచెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించినట్లయితే ప్రాణాంతకరమైన డెంగ్యూ మలేరియా,టైఫాయిడ్ లాంటి వ్యాధులు దరిచేరవని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో పశు వైద్యశాలతో పాటు,కల్వకుంట గ్రామాలలోని అంగన్వాడి సెంటర్,ప్రైమరీ పాఠశాల సబ్ సెంటర్ ను మంగళవారం ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు విద్యాబోధన ఎలా అందిస్తున్నారో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కల్వకుంటలో సబ్ సెంటర్ ప్రైమరీ, అంగన్వాడి సెంటర్ ను సందర్శించామని ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులు చదువులో మంచి ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు.అంగన్వాడి సెంటర్ లో పౌష్టికాహార లోపం కలిగి ఒక్కరే ఉన్నారని వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అంగన్వాడి నిర్వాహకులకు సూచించారు.అలాగే గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. మొదటి విడుదల లక్ష రూపాయలు వారి అకౌంట్లో జమకు అవుతున్నాయని త్వరతగతిన ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నట్లయితే విడుదలవారీగా వారి అకౌంట్లో డబ్బులు జమవుతాయని తెలిపారు. గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టాలని ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించినట్లయితే ప్రాణాంతకమైన వ్యాధులు దరిచేరమన్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు చేపట్టాలని లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు.పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒకరికి అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,ఎంపీఓ శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి కవిత వెంకట నరసింహారెడ్డి,అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## 12 మంది పేకాట రాయుళ్ల బైండోవర్..



**నిజాంపేట,ఆగస్టు12(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామ శివారులో గల భవానిధాబాలో మూడు ముక్కల పేకాటా ఆడిన ఆరుగురు వ్యక్తులను అలాగే కల్వకుంట,రజాకపల్లి గ్రామ సరిహద్దులో గల పౌల్ట్రీఫామ్ యందు మూడు ముక్కల పేకాటా ఆడిన 6 గురితో పాటు మొత్తం 12 మందిని సంవత్సరం కాలం పాటు సత్ప్రవర్తన గూర్చి నిజాంపేట తహసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడమైనది.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని,మీ గ్రామాలలో ఎలాంటి సంఘటనలు జరిగిన నేరుగా 100కు డయల్ లేదా డైరెక్ట్ గా సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గొప్యంగా ఉంచుతామని నిజాంపేట ఎస్ఐ రాజేష్ పేర్కొన్నారు.

## చిన్న ఘనపూర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మొక్కలు పంపిణీ..




**కొల్చారం,ఆగస్టు12( సూర్యరేఖ)** కొల్చారం మండలంలోని చిన్న ఘనపూర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఎన్జీసీలో భాగంగా విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏజాజ్ సుల్తానా మంగళవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మొక్కలను నాటి వాటిని పెంచే బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థిపై ఉందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎజాజ్ సుల్తానా,ఉపాధ్యాయులు సీతారాం,రమణ,బాబు, సుగుణ ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశభక్తిని చాటి చెప్పేందుకు తిరంగా ర్యాలీ







**నిజాంపేట,ఆగస్టు12(సూర్యరేఖ)** దేశభక్తిని పెంపొందించేందుకు నిజాంపేట మండల కేంద్రంలో పార్టీలకు అతీతంగా 300 మీటర్ల జాతీయ జెండాతో గ్రామంలో పురవీధుల గుండా తిరంగా ర్యాలీ చేపట్టామని నిజాంపేట మండల బిజెపి అధ్యక్షులు చంద్రశేఖర్ అన్నారు. గ్రామంలో విద్యార్థులు జాతీయ జెండాలు పట్టుకొని భారత్ మాతాకీ జై,జై జవాన్ జైకిసాన్ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... భారతదేశానికి స్వతంత్రం వచ్చి78 సంవత్సరాలు పూర్తవుతుందని భారతదేశ ప్రజలకు భారతీయ భావాలు పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నరేంద్రమోడీ పిలుపుమేరకు ప్రతి ఇంటి పైన జాతీయ జెండా ఎగరవేసి మన దేశభక్తిని చాటుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువకులు,వివిధ సంఘాల నాయకులు విద్యార్థులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,జిల్లా నాయకులు వెలుముల సిద్ధ రాములు,మండల ప్రధాన కార్యదర్శి నరేష్ మహంకాళి, సిద్ధరాంరెడ్డి,ఆకుల రమేష్,ప్రశాంత్ గౌడ్, ప్రశాంత్ మధు తీగల స్వామి,లింగం, ప్రణయ్ రమేష్ మహేష్ శంకర్,జైల్ సింగ్ సుధాకర్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ బికాలనీ కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియని నిలుపుదల చేయాలి..

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,ఆగస్టు12 (సూర్యరేఖ)** రోడ్డుభవనాలు,గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి,లతో వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా హెచ్ బి.కాలనీ కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియను ఆపాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.హెచ్ బికాలనీ కమ్యూనిటీ హాల్,ను హౌసింగ్ బోర్డు డిపార్ట్మెంట్ వారు వేలం వేయుటకు నిర్ణయం తీసుకొని ముందస్తు జాగ్రత్తగా కాలనీల సంక్షేమ సంఘాలకు కెవిఎట్ పిటిషన్ వేసి నోటీసులు ఇవ్వడం జరిగిందని,కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియని నిలుపుదల చేసి,ఈ కమ్యూనిటీ హాల్ ని కాపాడి జీహెచ్ఎంసీకి అప్పగించి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరడం జరిగింది. హౌసింగ్ బోర్డ్ డిపార్ట్మెంట్ వారు అట్టి కమ్యూనిటీ హాల్,ను అమ్మడానికి నిర్ణయించి ముందు జాగ్రత్తగా మాపై కెవిఎట్ పిటిషన్ ఫైల్ చేసి,స్థానిక కాలనీల సంక్షేమ సంఘాలకు నోటీసులు ఇవ్వడం జరిగింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవ తీసుకొని కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియని నిలుపుదల చేసి, కమ్యూనిటీ హాల్ ని కాపాడవలసిందిగా కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి,లతో కలిసి వివరించారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సానుకూలంగా స్పందించి సమస్యపై సమగ్ర పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫేజ్-2 అధ్యక్షులు వెంకటాచారి,ఫేజ్-1అధ్యక్షులు శివరాంప్రసాద్, గోవిందరెడ్డి,చంద్రమోహన్,తదితరులు పాల్గొన్నారు

# పార్కులను అన్ని విధాలుగా అభివృద్ధి చేశాం

**సరస్వతినగర్ కాలనీ పార్క్ పనులను కార్పొరేటర్ శాంతిసాహిత్యం శేఖర్,తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,ఆగస్టు12(సూర్యరేఖ)** నియోజకవర్గంలోని అన్ని పార్కులను అందంగా తీర్చిదిద్దినట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.నాచారం డివిజన్ పరిధిలోని సరస్వతీనగర్ లో రూ.20 లక్షలతో చేపట్టిన పార్క్ అభివృద్ధి పనులను నాచారం కార్పొరేటర్ శాంతి సాహిత్యం శేఖర్,తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. నాచారం సరస్వతీనగర్ కాలనీలో ఉన్న పార్క్ స్థలం ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా ఉండేదని పార్కు అభివృద్ధి కొరకు సుమారు 4 సంవత్సరాల క్రితం రూ.16 లక్షలు మంజూరు చేయించడం జరిగిందన్నారు.టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ ఎంతకీ పనులు ప్రారంభించకపోవడంతో చివరకు మంజూరైన నిధులు వెనక్కి వెళ్లిపోయినట్లు తెలిపారు.ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారంతో తిరిగి రూ.20 లక్షల నిధులు మంజూరు చేయించడం జరిగిందని వివరించారు. ఎట్టకేలకు పార్క్ అభివృద్ధి పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్,తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ ..ఏలాంటి ఆలస్యం లేకుండా తొందరగా పనులు పూర్తి చేసి కాలనీ వాసులకు పార్కును అందుబాటులోకి తీసుకు రావాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి.ఈ. బాలకృష్ణ,ఏఈ.వినీత్,వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ సరస్వతీనగర్ బాపూజీనగర్ కాలనీ వాసులు డివిజన్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ లో సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్





**సిసి రోడ్డు నిర్మాణ పనులో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు : కార్పొరేటర్ బన్నాల**

**ఉప్పల్,ఆగస్టు12(సూర్యరేఖ)**చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులు,కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి రాఘవేంద్రనగర్ కాలనీలో సుమారు రూ.17 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ గీతాప్రవీణ్ మాట్లాడుతూ...సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని కాలనీలో ఉండే ప్రజలకు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు.నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ.ఈ.రాధిక వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్ బాలకృష్ణగౌడ్, శ్యామ్ బీరప్పగడ్డ బాలు బంటిగౌడ్ రాఘవేంద్రనగర్ కాలనీఅసోసియేషన్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, సభ్యులు రవివర్మ కృష్ణారెడ్డి,విబిఎస్ కే. భాస్కరరావు సత్యనారాయణ గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సాకలోని పల్లె గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు




**నారాయణపేట,ఆగస్టు12(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి,లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ బోయ శ్రీనివాసులు ఆదేశాలమేరకు మంగళవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం, సాకలోని పల్లె గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్,న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డిఫెన్స్ కౌన్సిల్ వారు మాట్లాడుతూ...న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందని అన్నారు.ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు.అలాగే మాదక ద్రవ్యాల వాడకం ఒక ప్రమాదమైన వ్యాసనమని,ఈనాటి యువతరాన్ని దారిమళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దుర అలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైందన్నారు. ధూమపానం మద్యపానం వంటి వ్యసనాల కన్నా తీవ్రమైన ప్రభావకాలు,మాదక ద్రవ్యాల మత్తు మందులు పండించే వారు వ్యాపారం చేసేవారు,కలిగి ఉన్నవారు చట్టపరంగా కఠినంగా శిక్షార్హులన్నారు. మాదకద్రవ్యాలు,మద్యానికి బానిస కావడం వ్యక్తులను మాత్రమే కాకుండా వారితో సంబంధం ఉన్న వారందరి జీవితాన్ని నైతికతను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు.ప్రజలందరు సమానమే ఉన్నవాళు పేదవాళ్ళుని తేడా లేదు, పేదరిక నిర్మూలనా ,సంక్షేమ పథకాలు,సామాజిక భద్రతా ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతాయని అవగాహన కల్పించారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయాన్ని ప్రజల వద్దకు పొందవచ్చని అన్నారు.చిన్నపిల్లలకు18 సంవత్సరాలు నిండక ముందే వారికీ పెళ్లిళ్లు చేస్తున్నారని,అక్షరాస్యత చట్టపరమైన అవగాహన చేశారు.ముఖ్యంగా సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు,బాలకార్మిక చట్టాలు,తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ,స్త్రీ,పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని తెలిపారు.నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ రసీదులను జాగ్రత్త పరచుకొని, వారిని నష్టం ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. న్యాయపరమైన రక్షణ, చట్ట పరమైన అవగాహన ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి,అమలు వంటివి న్యాయసేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సలహాల కోసం 15100 నెంబర్,కు ఫోన్ చేసి,తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మిపతి గౌడ్,పంచాయత్ సెక్రటరీ రమీజాబేగం,ఏఈఓ అజయ్ కుమార్ వెంకట్రాములుగౌడ్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ పారలీగల్ వాలంటీర్,కృష్ణ వేణి ఇందిరమ్మ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో హెచ్ ఐవిపై అవగాహన కార్యక్రమం






**ఇంటర్నేషనల్ యూత్ డే సందర్భంగా అవగాహన ర్యాలీ..**

**హైదరాబాద్,ఆగస్టు12 (సూర్యరేఖ)** తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ యూత్ డే సందర్భంగా నగరంలోని బాగ్లింగంపల్లి పార్క్ నుండి ఆర్టీసీ కళ్యాణ మండపం వరకు హెచ్ఐవిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పార్థసారధి పాల్గొన్న కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసవి వెంకట్ రెడ్డి(ఐఏఎస్), జబర్దస్త్ కమెడియన్స్ బుల్లెట్ భాస్కర్,ఫైమాలు హాజరయ్యారు.రామంతపూర్ హెూమియోపతి కాలేజీ ఆవరణలో ఇంటర్నేషనల్ యూత్ డే నిర్వహించారు. ప్రోగ్రాంలో భాగంగా డాక్టర్లు హెచ్ఐవిఎయిడ్స్ పై అవగాహన కల్పించారు.గర్భిణులు హెచ్ఐవి పరీక్ష, పుట్టబోయే బిడ్డకు సురక్ష కవచం లాంటిదని పేర్కొన్నారు.

## మాదాసి కురుమమదారి కురువ,వ్యక్తులకు ఎస్సీ సర్టిఫికెట్ జారీ చేయొద్దు..

**ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ**



**నారాయణపేట,ఆగస్టు12(సూర్యరేఖ)** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎవరు లేరని వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్సీ సర్టిఫికేట్ జారీ చేయకూడదని జాతీయ ఎస్సీ కమిషన్ పై సూచన ప్రకారం జాతీయ ఎస్సీ కమిషన్ ఇండియ న్యూఢిల్లీ సూచన ప్రకారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాదాసి కురువ,మదారి కురువలపై ఎస్సీ సర్టిఫికెట్ ఇచ్చుటకు"విచారణ కమిటీ "వేశారు.కమిటీ ఆదేశాల మేరకు మండలాల్లో విచారణ జెరిపి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మాదాసి కుర్వలు, మాదారి కుర్వలు,నివసించుట లేదని,జిల్లా కలెక్టర్ విచారణ కమిటీ రిపోర్టు ప్రకారం మాదాసి కురువ,మదారి కురువ కులస్తులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎవ్వరు లేరని వారికి సర్టిఫికెట్లు నిలుపుదల చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ కి,ఆర్డిఓ కి మెమోరండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ అధ్యక్షుడు జె బాలరాజు మరికల్ మాజీ సర్పంచ్ లక్ష్మి రామస్వామి సీమ శివకుమార్ కమల్, సీమ రాఘవేంద్ర గూపనర్సిములు గూపచెన్నయ్య కుర్మయ్య వెంకటేష్ అంజి రాజు మాసన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



**రాజేంద్రనగర్,ఆగస్టు12(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గల ఈవీఎంల గోదాంను అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ఆర్డీవో వెంకట్ రెడ్డి,తో కలిసి మంగళవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చంద్రారెడ్డి ఈవీఎం గోడౌన్,ను తనిఖీ చేశారు. ఈవీఎంలు,బ్యాలెట్ యూనిట్,కంట్రోల్ యూనిట్,లు,ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు.సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు.సంబంధిత రిజిస్టర్,లను పరిశీలించి సంతకాలు చేశారు. గోడౌన్ వద్ద పోలీసుల బందోబస్తును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతి నెలా తనిఖీ చేస్తామన్నారు.ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం,వీవీప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు.ఈవీఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ తో పాటు రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి, తహసిల్దార్ బొమ్మ రాములు,ఎన్నికల విభాగం అధికారులు,తదితరులు ఉన్నారు.

## పాకిస్తాన్ ఉగ్ర దేశం అని మరోసారి రుజువైంది..

**విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్**



**కామారెడ్డి,ఆగస్టు12(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం విద్యార్థి సేన ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ...అమెరికా పర్యటనలో ఉన్నా పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ భారతదేశాన్ని ఉద్దేశించి అణు బెదిరింపులు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు."భారత్‌పై అణు బాంబుల దాడి చేస్తామని ప్రకటించడం పాకిస్తాన్ యొక్క రూపం ఇతర దేశాలు అర్థం చేసుకోవాలన్నారు.ఉగ్రవాద దేశంగా స్పష్టమైన నిదర్శనం.ఈ వ్యాఖ్యలతో ఆ దేశం అసలు ముఖచిత్రం ప్రపంచానికి మరోసారి బహిర్గతమైంది," అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.పాకిస్తాన్‌ను అంతర్జాతీయంగా ఉగ్రవాద దేశంగా గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని వినయ్ కుమార్ ప్రపంచ దేశాలను డిమాండ్ చేశారు.ఇటువంటి బెదిరింపులకు భారతదేశం భయపడేది లేదని,ప్రతిస్పందించాల్సి వస్తే పాకిస్తాన్‌ను నేలమట్టం చేసే శక్తి భారత్‌కు ఉందని ఆయన హెచ్చరించారు. "భారత యువత దేశ భద్రత కోసం ఏ సమయంలోనైనా పోరాటానికి సిద్ధంగా ఉంది అన్నారు.ఈ సమావేశంలో విద్యార్థి సేన నాయకులు రాహుల్ వేణు దినేష్ ఓంప్రసాద్ జైరాం రమేష్ శ్రీకాంత్ బ్రీగొండ మధు గోపాల్ నవీన్ అంజి, తదితరులు పాల్గొన్నారు

# జనప్రియ టౌన్షిప్ లోని డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతా





**మందముల పరమేశ్వర్ రెడ్డి**

**"బస్తీ బాటలో గుర్తించిన ప్రధానసమస్యల పరిష్కారానికై పరమేశ్వర్ రెడ్డికి వినతి పత్రం..**

**నెమలి అనిల్ కుమార్**

**ఉప్పల్,ఆగస్టు12 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్తీబాట కార్యక్రమంలో గుర్తించిన ప్రధాన సమస్యల పరష్కారం కోసం మంగళవారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిని నెమలి అనిల్ కుమార్ కలిసి పలు సమస్యలను వివరించి వినతిపత్రాలని అందజేయడం జరిగింది. సానుకూలంగా స్పంచించిన పరమేశ్వర్ రెడ్డి వెంటనే అధికారులతో మాట్లాడి ప్రధాన సమస్యగా ఉన్న జనప్రియ టౌన్షిప్ డ్రైనేజీ వ్యవస్థను మార్చేవిధంగా త్వరలో బాక్స్ డ్రైనేజీ ఎక్స్టెన్షన్ పనులను మొదలు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తండ్రా శ్రీకాంత్ రెడ్డి,జనప్రియ టౌన్షిప్ అసోసియేషన్ సభ్యులు గణేశ్ ఆంథోనీ దయాకర్ రెడ్డి,మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ గుడిలో పూజలు చేస్తే తప్పేంటి.?






**హిందువుల మనోభావాలను కాంగ్రెస్ దెబ్బతీస్తోంది..**
**బీజేపీ కార్పొరేటర్లను అరెస్ట్ చేయడం మూర?త్వం..**
**రాష్ట్రంలో అరాచక పాలన..**
**తోకల శ్రీనివాస్ రెడ్డి హౌస్ అరెస్ట్..**

**రాజేంద్రనగర్,ఆగస్టు12** జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ గుడి వద్ద హిందూ సంఘాలు నిర్వహించ తల పెట్టిన కుంకుమార్చనకు వెళ్లకుండా పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడంపై రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం బంజారాహిల్స్ పెద్దమ్మ గుడిలో భాజపా నేతలు కుంకుమార్చన చేయాలని నిర్ణయించారు.కొన్ని రోజుల క్రితం దుండగులు ఈ ఆలయాన్ని ధ్వంసం చేయడంతో వివాదం నెలకొంది. రాష్ట్ర బిజెపి పిలుపుమేరకు వెళ్తారన్న నేపథ్యంలో ముందస్తుగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిని హౌస్ అరెస్టు చేశారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. పెద్దమ్మ గుడికి హిందువులు పోతే తప్పేందని ప్రశ్నించారు.హిందువుల మనోభావాలు దెబ్బతీస్తే సహించేదిలేదని ఆయన మండిపడ్డారు.రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందనడానికి చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని అన్నారు.భాగ్యనగర్‌లో హిందూ సంఘాలను బీజేపీ కార్యకర్తలందరినీ అరెస్ట్ చేయడం మూర?త్వమని ఆరోపించారు. పెద్దమ్మ గుడిని కూల్చిన గూండాలను అరెస్ట్ చేయకుండా. శాంతియుతంగా పూజలు నిర్వహించే హిందూ సంఘాల నాయకులను కార్యకర్తలను అరెస్ట్ చేయడం దుర్మార్గం అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓ వర్గం ఓట్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్లాంటి దిక్కుమాలినకుట్రలు చేస్తోందని మండిపడ్డారు.రేవంత్ సర్కార్ హిందువుల మనోభావాలతో ఆటలాడుకుంటోందని ధ్వజమెత్తారు.రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ప్రతిపక్ష పార్టీల నాయకులను నిర్బంధించడం మానుకోవాలని చెప్పారు.నిర్బంధాలతో కార్యక్రమాలను అడ్డుకోవాలని చూడడం దురదృష్టకర మని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ సర్కారు కూడా ముందస్తు అరెస్టులు చేయడం పరిపాటిగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. దేవాలయాలకు రక్షణ కరువైందని తోకల శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు తావులేదని దుయ్యబట్టారు. ఇదేవిధంగా కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలను చేపడతామని తోకల శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. అక్రమంగా గృహనిర్బంధం చేయడం హిందూ సమాజంపై యుద్ధం ప్రకటించినట్లే అని మండిపడ్డారు.రాష్ట్ర ప్రజలు అన్నీ పరిణామాలను గమనిస్తూనే ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండుయాదవ్,సీనియర్ బిజెపి నాయకులు చెన్ రెడ్డి బుచ్చిరెడ్డి,మాజీ అధ్యక్షులు అడికే జనార్ధన్ రావుల భాస్కర్ బబ్లూ,శశిరెడ్డి, మధుసూదన్ రెడ్డి,ఎన్నూ శంకర్ రెడ్డి,పొప్పుట్ కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# శ్రీశ్రీశ్రీ రాఘవేంద్రస్వామి 354వ ఆరాధన వాళ్లు పాల్గొన్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు





**ఉప్పల్,ఆగస్టు12 (సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ గణేష్ నగర్ లో గల రాఘవేంద్ర స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ రాఘవేంద్రస్వామి 354వ ఆరాధన ఉత్సవాల సందర్భంగా స్వామివారిని ఉప్పల్ కార్పొరేటర్ రజితరెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆగి రెడ్డి,తాఫిక్,ఆకారపు అరుణ్,కంది శ్రవణ్ రెడ్డి, గరిక సుధాకర్ రాఘవేంద్రస్వామి,మఠం మేనేజర్ ఎన్.రమేష్ ఆచార్,విచరణకర్త బండి వినయ్ ఎం.రమేష్ గురు రాజా,విజయ్ విట్టల శ్రీనివాస్ దేశాయ్ అనుమేష్ కులకర్ణి కేశవ్ బార్తెస్,ఉపేందర్ రెడ్డి,వాళ్ళపు శ్రీకాంత యాదవ్ రాజిరెడ్డి, పేట మురళీముదిరాజ్ ధర్మేందర్ నాయక్ సంధ్యా రాణి,బెస్త భాస్కర్ జిల్లు (బురన్) అశోక్, గడం నరసింహ,ముత్యాల జంగయ్య బాబురావు కిషోర్ సంపత్ సచిన్,సందీప్, భాస్కర్ జంగయ్య అరుణ్ సాయి రామరాజ్, చింటూ సలీమ్ మెంగా శోభా అంబికా,తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి మండల బిజెపి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సంకేపల్లి యాదయ్య



**శంకర్ పల్లి,ఆగస్టు12(సూర్య రేఖ)** శంకర్ పల్లి మండల పరిధి మోకిలా గ్రామానికి చెందిన సంకేపల్లి యాదయ్య శంకర్ పల్లి మండల బిజెపి ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బిజెపి పార్టీని గల్లి నుండి ఢిల్లీ వరకు అధికారాన్ని దక్కించుకోవడమే తమ ముందున్న కర్తవ్యం అని తెలిపారు.భారత ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న నిస్వార్ధమైన పనులకు యావత్తు దేశం జేజేలు తెలుపుతుందని తెలిపారు. ప్రపంచదేశాలలో భారతదేశాన్ని ఒక గుర్తించే స్థాయికి ఎదగడం చాలా గర్వంగా ఉందని అన్నారు.మనం భారతదేశంలో నివసిస్తున్నందుకు భారతదేశాన్ని రక్షించే భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని కోరారు. రోడ్లు,మరుగుదొడ్లు,స్మశానవాటికలు,రేషన్ బియ్యం,ఇంకా చెప్పాలంటే చాలా ఉన్నాయి,కానీ ఇలా అన్నింటికీ నరేంద్రమోడీ ప్రభుత్వం డబ్బులను కేటాయిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటయ్య రాజు కమల్ రాము,రవి,పుల్యా, మల్లేష్,హనుమంతు,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ కాంగ్రెస్ ఎంపీలు ఈవీఎంలపై చేస్తున్న ఆరోపణలు అర్ధ రహితం..

**నీలం చిన్నరాజులు**



**కామారెడ్డి,ఆగస్టు12(సూర్యరేఖ)**దేశ ప్రయోజనాలే,ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తున్న బీజేపీ గత మూడు పార్లమెంట్ ఎన్నికలలో సగానికి పైగా రాష్ట్రాల్లో ప్రజల మన్ననలు పొంది అధికారంలోకి వస్తే. ప్రజల మధ్య కులాలు,మతాల వారిగా చిచ్చు పెడుతూ ఎప్పటికప్పుడు దేశం, సైనికులు హిందువపై తన అక్కసును కక్కుతూ ప్రజల చీత్కారాలకు గురవుతూ కూడా ప్రజల నాడి పెట్టుకోకుండా ఈవీఎంలను తప్పు పడుతూ.. ఇప్పుడు కొత్తగా ఎన్నికల సంఘంపైనే ఆరోపణలు చేస్తున్న రాహుల్‌గాంధీ సారధ్యంలోని కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ బద్ధమైన సంస్థపై ఆరోపణలు చేయటం విడ్డూరం అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అన్నారు. నరేంద్రమోదీ సారధ్యంలో బీజేపీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజల్లో ఆదరణ రోజు రోజుకి పెరుగుతుండటం వల్లే రాహుల్ గాంధీ, ఇండియా కూటమి పార్టీలు ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. కర్ణాటక, తెలంగాణలలో గెలిచినప్పుడు ఈవీఎంలు,ఎన్నికల సంఘంపై కానీ ఆరోపణలు చేయని కాంగ్రెస్,ఓటమి చెందినప్పుడు మాత్రం ఈవీఎంలపై ఆరోపించడం సిగ్గుచేటు అని అన్నారు.ఎలాంటి అను మానాలు ఉన్నా లిఖిత పూర్వకంగా రాసి ఇస్తే చర్యలు తీసుకుంటామని ఎన్నికల సంఘం స్పష్టం చేసినప్పటికీ కావాలనే ఆరోపిస్తూ ప్రజలను, మీడియాను తప్పు తోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జిల్లాప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి,శ్రీకాంత్,వేణు, సురేష్,సంతాష్ రెడ్డి,రవీందర్,రాజేష్,రాజా గోపాల్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## లంబాడాకుల పోరాట సమితి కన్వీనర్ గా . నవసిలాల్ నాయక్..



**కామారెడ్డిఆగస్టు12(సూర్యరేఖ)** లంబాడ హక్కుల పోరాట సమితి క్రమశిక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా కన్వీనర్ గా మల్లోత్ నౌసిలాల్ నాయక్,ను జాతీయ వ్యవస్థాపకులు బెల్లయ్య నాయక్ ఆదేశాల మేరకు లంబాడి హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గణేష్ నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాణాప్రతాప్ రాథోడ్ చేతుల మీదుగా మంగళవారం నియామక పత్రాలు అందజేశారు.అనంతరం వారిని చాలువాతో సన్మానించి ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా నవ్వుసి లాల్ నాయక్ మాట్లాడుతూ...కామారెడ్డి జిల్లా కన్వీనర్ గా బాధ్యతలు అప్పజెప్పినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.లంబాడ హక్కులపై తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బద్రినాయక్, గౌరవ అధ్యక్షులు రూప్సింగ్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి రవీందర్ నాయక్,పట్టణ అధ్యక్షులు మోహన్ నాయక్,ప్రధాన కార్యదర్శి రాజునాయక్,గంగావతి, వినోద్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ చదువరులతోనే సాధ్యం





**డిజిటలీకరణ,కృత్రిమ మేథకి పెద్దపీట వేసే గ్రంథాలయాలను భవిష్యత్తు దిక్సూచిగా వాడుకోవాలి..**
**తెలంగాణా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా.ఎం.డి.రియాజ్**

**ఉప్పల్,ఆగస్టు12 (సూర్యరేఖ)** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల,తెలుగు గ్రంథాలయ విభాగాల ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా తెలంగాణా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ పీఠాధిపతి,చైర్మన్ డా. ఎం.డి.రియాజ్ హాజరయ్యారు. గ్రంథాలయాలు ఙ్ఞాన భాండాగారాలని,వాటిని భవిష్యత్తుకి దిక్సూచిగా వాడుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. ముఖ్యఅతిథిని సభకి డా.జి.తిరుపతయ్య పరిచయం చేశారు.ఈ సందర్భంగా డా.రియాజ్ మాట్లాడుతూ..పుస్తక పఠనం వ్యసనం అవ్వాలని, ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ చదువరులతోనే సాధ్యమని సూచించారు.విద్య ద్వారానే వ్యక్తిత్వ వికాసం సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సామాజిక సేవాభావం అంకురిస్తాయని పేర్కొన్నారు. డిజిటలీకరణకి,కృత్రిమ మేథకి పెద్దపీట వేసే గ్రంథాలయాలు నేటి ఆవశ్యకతగా పేర్కొన్నారు. సభా నిర్వాహకులు తెలుగు సహాయాచార్యులు జె.విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ...భారత గ్రంథాలయ పితామహుడు ఎస్.ఆర్ రంగనాథన్ సేవలను ప్రస్తావించి పుస్తకపఠనం,సాహిత్య అధ్యయనం ఆవశ్యకతని సమ్మిళిత సమాజాభివృద్ధి మార్గాన్ని వివరించారు. గ్రంథాలయ అధికారి డా.ఆర్. చంద్రసాగర్ కళాశాల ఓఎన్ఓఎస్,ఎన్ డిఎల్ఐ రిజిస్ట్రేషన్లను గూర్చి,కళాశాల గ్రంథాలయ ప్రగతిని వివరించారు.ఈ సందర్భంగా వ్యాసరచన వంటి వివిధ పోటీలను పుస్తక ప్రదర్శనని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా.సిహెచ్ సత్యనారాయణ కె.గీత పి.విజయ్ కుమార్ డా.వి.శ్రీనివాసరావు డా.పి.వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షాలతో నిరాశ్రయులైన వారిని ఆదుకోవాలి





**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకుల డిమాండ్**

**మణికొండ,ఆగస్టు12(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీ ఇటీవల కురిసిన వర్షాలతో ప్రఖ్యాత శివాలయం ప్రహారీగోడ కూలడంతో స్థానికంగా నివసిస్తున్న నాలుగు ఇండ్లు నేలమట్టం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండిపడ్డారు.ఈ మేరకు మంగళవారం వారు మున్సిపాలిటీలో దెబ్బ తిన్న సామాన్యులను ఆదుకోవాలని మున్సిపల్ అధికారులను బీఆర్ఎస్ నాయకులు కోరారు.ఈ మేరకు మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షపాతం నమోదు కావడం అందుకు తగ్గట్టు డ్రైనేజ్ సదుపాయం లేకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.అయితే స్థానికంగా ప్రఖ్యాతిగాంచిన శివాలయం ప్రహారీగోడ పటిష్టమైన స్థాయిలో లేకపోవడం వల్ల కూలడం పరిణామంగా 4 ఇండ్లు నేలమట్టం కావడం,ఆ కుటుంబీకులు కట్టు బట్టలతో బయట ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.వారిని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని,ఇండ్లు కట్టుకోవడానికి సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆలయ నిర్వాహకులు చేపట్టిన చర్యలు ఏంటో సంబంధిత ఎండోమెంట్ అధికారులు తెలుసుకోవాలని,ప్రహరీగోడ కూలడంపై ఉన్నత స్థాయి అధికారులు చేపట్టిన చర్యలు ప్రజలకు తెలుపాలని,వాతావరణ శాఖ అధికారులు జారీచేసిన హెచ్చరికల ప్రకారం మళ్లీ వర్ష సూచనలు ఉన్నాయని,కావున లుకలుకగా మారిన మిగిలిన ఆలయ ప్రహారీగోడ వర్ష ప్రభావం వలన మళ్ళీ కులవచ్చని అందుకు సంబంధించి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆలయ నిర్వాహకులకు వివరించారు.మున్సిపల్ అధికారులు ఏమైనా నోటీసులు జారీచేశారా లేక తమకు ఏమి పట్టనట్లు ఎప్పటి మాదిరి నిమ్మకునీరెత్తినట్లు ఉన్నారా అని ప్రశ్నించారు. ఇకపై ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్,ఉపేంద్రనాథ్ రెడ్డి,బాబురావు,బండమీది మల్లేష్,సుమన్,సంగం శ్రీకాంత్,యాలాల కిరణ్ భానుచందర్,షేక్ ఆరీఫ్ సుమనళిని చెరుకూరి బాలాజీ,సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో లాభాల్లో వాటా హక్కు సాధించిన మహానేత,అమరజీవి కామ్రేడ్ కేఎల్.మహేంద్ర

**ఏఐటీయూసీ జీడీక్ 11 వ ఇంక్లైన్ నాయకులు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గోడిశల నరేష్**

**గోదావరిఖని,ఆగస్టు11(సూర్య రేఖ):** ఆర్ జీవన్ జీడీకే 11 ఇంక్లైన్ లో కామ్రేడ్ కే.ఎల్.మహేంద్ర 18వ వర్ధంతి కార్యక్రమం అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కామ్రేడ్ గొడిశల నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి సీనియర్ నాయకులు యాకయ్య,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ యాస శ్రీనివాస్ పాల్గొని కేఎల్ మహేంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమ్మెల వల్ల సింగరేణి నష్టాలు వస్తే అని కనుక సమ్మె చేస్తే బొగ్గు గనులు మూసి వేస్తామని చెబితే ఆనాడు కేఎల్ మహేంద్ర సంస్థ లాభాలు వస్తే లాభాలలో 10 శాతం వాటా కార్మికులకు ఇస్తామని ఒప్పందం చేసుకొని దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థల్లో లేని లాభాల వాటా హక్కు సాధించిన మహానీయుడని అన్నారు. ఈయన చివరి వరకు 2007 ఆగస్టు 12న తుది శ్వాస వదిలారు.నేడు సింగరేణిలో పని చేస్తున్న కార్మికులు అనుభవిస్తున్న లాభాల వాటా కేల్ మహేంద్రా కృషి ఫలితమే అని గమనించాల న్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ కమిటీ నాయకులు చెప్పాలా భాస్కర్ పొన్నం రంజిత్,గడ్డం బాలకృష్ణ, కత్తుల మల్లేష్ కళ్యాణ రియాజ్,సాయి కృష్ణారెడ్డి, పెరుగు రాజేష్ మందల కిరణ్ సురేష్ వెంకటేష్ క్రాంతి రఘు,వీరితో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



## లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు కాలనీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలి..

**జలమండలి జనరల్ మేనేజర్ లక్ష్మిని కోరిన అసోసియేషన్ సభ్యులు**



**రాజేంద్రనగర్,ఆగస్టు12(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డుకాలనీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాలనీ అధ్యక్షులు అడికే రాజు,అసోసియేషన్ సభ్యులతో కలిసి జలమండలి జనరల్ మేనేజర్ లక్ష్మిని కోరారు.మంగళవారం జనరల్ మేనేజర్ లక్ష్మిని కలిసి కాలనీ అధ్యక్షులు అడికే రాజు,కాలనీ అసోసియేషన్ సభ్యులు హనుమాన్లు,ప్రకాష్ రావు,రవీందర్ తదితరులతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అడికె రాజు మాట్లాడుతూ...స్థానికంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నార న్నారు.స్థానికంగా సరైన డ్రైనేజీ వ్యవస్థలేదన్నారు. మురుగునీరు నిత్యం రోడ్లపైనే పారుతుందన్నారు. దీంతో రోడ్లు సైతం పాడవుతున్నాయన్నారు. దుర్వాసన సైతం వెదజల్లుతుందని వివరించారు. అన్ని సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.ఈ మేరకు అధికారులు సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.


## సమాచార కమిషనర్ అయోధ్యరెడ్డిని కలిసిన డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు.



**కామారెడ్డి,ఆగస్టు12(సూర్యరేఖ)** రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి ఆదిత్యరెడ్డిని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోని శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిరణ్,తదితరులు పాల్గొన్నారు


## మున్నూరు కాపు సంఘం సెక్రటరీగా.

**నీలం నరసింహులు**




**కామారెడ్డి,ఆగస్టు12(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రటరీగా కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన నీలం నరసింహుల,ను నియమించారు.ఈ నియామక పత్రాన్ని మంగళవారం హైదరాబాద్ మున్నూరు కాపు మహాసభ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సర్దార్ పురుషోత్తం రావు చేతుల మీదుగా నీలం నర్సింహులు నియామక పత్రం అందజేశారు అనంతరం నీలం నరసింహులు మాట్లాడుతూ... మున్నూరు సంఘం అభివృద్ధికి మరియు తన పదవికి న్యాయం చేస్తానని తెలిపారు.కామారెడ్డి జిల్లాలో ఉన్న మున్నూరు కాపు సభ్యులను కలుపుకొని సంఘ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు మామిండ్ల అంజయ్య,ప్రధానకార్యదర్శి పెద్ది పెంటయ్య,లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్



**కామారెడ్డి,ఆగస్టు 12 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలం కాచాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు సింగిల్ విండో చైర్మన్ కిష్ట గౌడ్ కుమారుని వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మద్ది చంద్రకాంత్ రెడ్డి,భీమ్ రెడ్డి,బల్యాల సుదర్శన్, మాజీ ఎంపీపీ సుదర్శన్,నర్సింగరావు,దశరథం, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# జిల్లాలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**రంగారెడ్డి జిల్లా,ఆగస్టు12(సూర్యరేఖ)** నిరంతర వర్షాల దృష్ట్యా రానున్న రెండు రోజుల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించడం వల్ల అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు.మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అధికారులతో కలిసి భారీ వర్షాలు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు,వన మహోత్సవం,ఇందిరమ్మ ఇండ్లపై ఎంపీడీఓలు మున్సిపల్ కమిషనర్లు,ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...రెడ్ అలెర్ట్ ప్రకటించినందున ఆయా మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీఓలు తమ యాక్షన్ టీంలకు సంబంధించి ఫీల్డ్ ఆఫీసర్లు,సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని తప్పనిసరిగా కంట్రోల్ రూమ్లను ఏర్పాటు చేసుకుని 24/7 అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు.విద్యుత్ రెవెన్యూ పోలీసు ఆర్ అండ్ బీ పంచాయితీరాజ్ ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుని ప్రమాదకరంగా ఉండే నాలాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ముఖ్యంగా భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం (మనుషులు/ జంతువులు) జరగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలు హాస్టల్స్ తో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించాలని పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను కూడా సురక్షిత భవనాలకు తరలించాలన్నారు.15 సెంటీ మీటర్ల వర్షం పడినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని,భారీ వర్షాలపై మున్సిపాలిటీల్లో మండలాల్లో ప్రజలకు ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలని ఫంక్షన్హాల్స్ సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ప్రమాదరంగా ఉన్న చెరువులు,ప్రాజెక్టులను పరిశీలించి లీకేజీలు ఉంటే గుర్తించి వెంటనే పరిష్కరించాలని షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.వర్షాల నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని ముందస్తుగా నిల్వ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆయన సూచించారు.రోడ్లపై విరిగిన చెట్లను అప్పటికప్పుడు తొలగించాలని భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు,సిబ్బంది పూర్తి స్థాయిలో ఫీల్డ్లో ఉండాలని కలెక్టర్ తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నందున వన మహోత్సవంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలని,వారంలోగా పూర్తి స్థాయిలో మొక్కలు నాటాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు.అదే విధంగా ఇందిరమ్మ ఇండ్లకు నిర్మాణాలు పూర్తయిన వాటికి బిల్లులు వెంటనే మంజూరు చేయాలని,డివియేషన్ వల్ల నిలిచిపోయిన ఇండ్లకు సంబంధించి ప్రొసిడింగ్స్ ఇవ్వాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ సిస్టమ్ ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలను ఈ నెల 16 లోగా సమర్పించాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు.వరదలు,ప్రమాదాలు సంభవిస్తే అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 7993103347,040-23237416కు సమాచారం అందించాలని కంట్రోల్ రూం 24 గంటకు పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు.వీడియో కాన్ఫరెన్స్లో డీఆర్ఓ సంగీత,డీఆర్డీఓ పీడీ శ్రీలత,డీపీఓ సురేష్ మోహన్,వ్యవసాయ శాఖ అధికారి ఉష,హౌసింగ్ పీడీ నాయక్,డీఈఓ సుశీందర్రావు,ఎస్సీ సంక్షేమ అధికారి రామారావు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు భూసమస్యలపై అవగాహన సమావేశం..

తహసిల్దార్ శ్రీనివాసచారి



**కొల్చారం,ఆగస్టు12(సూర్యరేఖ)** కొల్చారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు బుధవారం ఉదయం 11.00 గంటలకు లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు భూసమస్యలు,చట్టాలపైన సునీల్ అడ్వకేట్,తో అవగాహన సమావేశం నిర్వహించడం జరుగుచున్నదని తహసిల్దార్ శ్రీనివాసచారి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని రైతులందరూ కొల్చారం మండల కేంద్రంలోని వేదిక నందు జరుగుచున్న అవగాహన సమావేశంలో పాల్గొనాలని తహసిల్దార్ శ్రీనివాసచారి కోరారు.

## యువత సన్మార్గంలో నడవాలి..

రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి




**కామారెడ్డి,ఆగస్టు12(సూర్యరేఖ)** యువత సన్మార్గంలో నడిచి తల్లిదండ్రులు గురువుల మాట నిలబెట్టాలని రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి అన్నారు.మంగళవారం అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి ఓటర్ల ఆధ్వర్యంలో యువజన దినోత్సవం సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ...యువత అభివృద్ధి రక్ష సాధనలో ముందుండాలని,చెడు మార్గంలో నడవవద్దని, తల్లిదండ్రులు,గురువుల నమ్మకాన్ని నిలబెట్టి సన్మార్గంలో నడవాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దక్షిణ ప్రాంగణ అధ్యక్షుడు డాక్టర్ అంజయ్య,ప్రోగ్రాం చైర్మన్ పున్న రాజేష్,రోటరీ క్లబ్ అధ్యక్షుడు శంకర్,తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన యువ నాయకుడు ఇలియాస్ అలీ..



**కామారెడ్డి,ఆగస్టు12(సూర్యరేఖ)**కామారెడ్డి నియోజకవర్గం బిక్నూర్ మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కమ్మరి అశోక్ అనారోగ్యంతో మృతిచెందాడు.ఈ విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్ అలీ మంగళవారం కమ్మరి అశోక్ ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు.వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి,పార్టీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రకాంత్ రెడ్డి,భీమ్ రెడ్డి,మల్యాల సుదర్శన్,మాజీ ఎంపీపీ సుదర్శన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింగరావు,దశరథంతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## హర్ ఘర్ తిరంగ అనే నినాదంతో ప్రతి ఇంటిపై జాతీయజెండా ఎగురావేదం..

వెంకటేష్ యాదవ్



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు12 (సూర్యరేఖ)** భారతదేశ ఐఖ్యత సమగ్రత ప్రపంచ దేశాలకు చాటిచేప్పేవిదంగా ప్రతి విద్యార్థి జాతీయత భావం కలిగి ఉండాలని 15 ఆగస్టుకు హర్ ఘర్ తిరంగ జెండా అనే నినాదంతో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను ఉత్సాహంగా ఘనంగా జరుపుకుందామని భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జియాగూడ డివిజన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ...రేపటి పౌరులైన నేటి చిన్నారులలో జాతీయ భావన,దేశభక్తి పేంపొందించేందుకు ఆగస్టు15కు ప్రతి వీథుల్లో,ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి హర్ ఘర్ తిరంగ జెండా ఉంచారహేహమార అని ఎలుగేత్తి చాటాలన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ లో ఆకస్మికంగా డాగ్ స్క్వాడ్ బాంబు స్క్వాడ్ తనిఖీలు




**రామాయంపేట,ఆగస్టు12(సూర్యరేఖ)** స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండడానికి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం మెదక్ జిల్లా రామాయంపేట బస్టాండ్ ప్రాంగణంలో అక్కన్నపేట రైల్వే స్టేషన్ ప్రాంగణంలో డాగ్ స్క్వాడ్ బాంబు స్క్వాడ్ బృందాలు హెడ్ కానిస్టేబుల్ రవీందర్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలో భాగంగా మత్తు పదార్థాల రవాణాను గుర్తించడానికి ప్రజలలో భద్రత భావాన్ని పెంపొందించడం కోసం ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికుల వద్ద ఉన్న లగేజ్ బ్యాగులు కార్గో సెంటర్ లో వున్నలగేజ్లతో పాటు ప్రయాణ ప్రాంగణంలో బాంబు స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ లతో కలిసి అణువణువు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణ పోలీసులు సిబ్బంది ఆర్టీసీ కంట్రోలర్ ప్రసాద్ బాంబు స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సుప్రీంకోర్టు ఉత్తర్వులు స్వాగతిస్తున్నాం



**మంథని, ఆగస్టు12 (సూర్యరేఖ) :**న్యాయవాద దంపతుల హత్య కేసు విచారణను సిబిఐకి అప్పగిస్తున్నట్లు తీర్పు వెలువడిన నేపథ్యంలో సుప్రీంకోర్టు ఉత్తర్వులను స్వాగతిస్తున్నామని మంథని పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది శశిభూషణ్ కాచే మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. న్యాయవాద దంపతుల హత్య కేసు విచారణను సుప్రీంకోర్టు సిబిఐకి అప్పగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను స్వాగతిస్తున్నామని సిబిఐ విచారణలో వాస్తవ విషయాలు వెలుగులోకి వస్తాయని ఆయన తెలిపారు. కుట్రదారులను బయటకు తీసి న్యాయవ్యవస్థపై నమ్మకం కలిగి బాధిత కుటుంబాల సంఖ్యను న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ బహిరంగ సభ



**గోదావరిఖని,ఆగస్టు12(సూర్యరేఖ):** గోదావరి ఖని చౌరస్తాలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ యూనియన్ ఆధ్వర్యంలో యాదగిరి సత్తయ్య అధ్యక్షులు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్త కాపు లక్ష్మారెడ్డి,బిఎంఎస్ జాతీయ నాయకులు,బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమ సింగరేణి పరిశ్రమ పరిరక్షణ కార్మిక హక్కుల సంరక్షణ కొరకు దీర్ఘకాలిక ఆందోళన కార్యక్రమాలు జూలై 23 నుంచి సెప్టెంబర్ 17 వరకు దేశవ్యాప్త ఆందోళనలు ప్రజా ఉద్యమాలు చేస్తూ కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులను ప్రభావిత గ్రామాల ప్రజలను చైతన్య పరుస్తూ దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గుగని సింగరేణి పరిశ్రమ సమస్యలను పరిష్కారం కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలలో సభ్యత్వ వెరిఫికేషన్ ఆధారంగా నడుస్తున్న పద్ధతిని సింగరేణిలో అమలు చేయాలని ప్రజాస్వామ్య పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేశారు.మైండ్స్ మినరల్స్ డెవలప్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ 2015 ప్రకారం వేలంపాట ద్వారా నూతన బొగ్గు గనులను సాధించుటకు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కోల్ ఇండియా మాదిరిగా అలవెన్స్ లపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంటు చెల్లించాలని డిమాండ్ చేశారు.సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం ఉండరాదని పారిశ్రామిక చట్టాల వివాదం ప్రకారం కార్మిక సంఘాల ప్రాతినిధ్యం కొనసాగించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన విద్యుత్తు,బొగ్గు బకాయిలు రూ.39,669 కోట్లు వెంటనే సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని,లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి సంస్థలు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు,హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల రమాకాంత్,పులి రాజారెడ్డి ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి,డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పొన్నమనేని వేణుగోపాలరావు మాదాసి రవీందర్ ఆకుల హరిణ్,కర్రావుల మహేష్ సాయవేణి సతీష్,వడ్డేపల్లి కుమార స్వామి,గట్టు శ్రీనివాస్,రౌతు రమేష్,పల్లె శ్రీనివాస్,తాట్ల లక్ష్మయ్య పోరండ్ల వెంకటేశం సల్వాజ్ మనోహర్రావు,నిరంజన్,కే రమేష్,వేణు కుమ్మరి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కడుపు నిండా భోజనం పెట్టిన యువ సంకల్ప ఫౌండేషన్

ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజకుమార్




**సుల్తానాబాద్,ఆగస్టు12(సూర్య రేఖ):** పొట్ట చేత పట్టుకొని రాష్ట్రంగాని రాష్ట్రానికి వచ్చిన ఛత్తీస్గఢ్ రాయచూర్ నుంచి వచ్చిన ఓ కుటుంబానికి యువ సంకల్ప ఫౌండేషన్ బాసటగా నిలిచింది. కుటుంబ సమేతంగా వచ్చి జీవనోపాధి పొందుదామనుకుంటే ఇక్కడ జీవన ఉపాధి లేక తినడానికి తిండికి లేక అల్లాడుతూ వారి పిల్లలను రోడ్డుమీద అన్నం పెట్టించాలని అడుగుతూ తిరుగుతుండగా సుల్తానాబాద్ లో స్థానికులు యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ కు ఫోన్ ద్వారా తెలియజేశారు.దీంతో తక్షణమే స్పందించిన యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్ సుల్తానాబాద్ బస్టాండ్ లో నివాసం ఉన్న వారిని స్వయంగా వెళ్లి వారి కుటుంబ సభ్యులకు కడుపునిండా భోజనం అందించి వారి కడుపు నింపారు.ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ..మున్సిపల్ పరిధిలో ఎవరైనా ఆకలితో ఉన్న వారు మమల్ని సంప్రదిస్తే మేము వారికి ఉచితంగా భోజనం అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా యువ సంకల్ప ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కామని రాజేంద్ర ప్రసాద్,ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్ ఫౌండేషన్ సభ్యులు ఆశాడపు క్రాంతి కుమార్, కుర్మ ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.



# ‘కోర్ట్’ శ్రీదేవికి పెళ్లయిపోయిందా? ఇది అసలు నిజం



ఈ ఏడాది వచ్చిన హిట్ సినిమాల్లో ‘కోర్ట్’ ఒకటి. తక్కువ బడ్జెట్‌తో తీసిన ఈ చిత్రం శ్రీదేవి అనే అమ్మాయి మంచి ఫేమ్ తెచ్చుకుంది. ఇప్పుడు అదే ఊపులో తమిళంలో ఒకటి, తెలుగులో ఒకటి రెండు చిత్రాలు చేస్తోంది. కొన్నిరోజుల క్రితమే సొంతంగా కారు కూడా కొనుక్కుంది. ఆ ఫొటోలు సోషల్ మీడియాలో బాగానే వైరల్ అయ్యాయి. ఇప్పుడు ఏకంగా ఈమెకు పెళ్లయిపోయిందనే టాక్ వినిపిస్తుంది. ఇంతకీ ఏంటి విషయం? శ్రీదేవి.. రీసెంట్‌గానే రాఖీ పండగని సెలబ్రేట్ చేసుకుంది. తన సోదరుడి చేతికి రాఖీ కట్టింది. ఆ వీడియోని తన ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. అయితే నెటిజన్లు ఈ వీడియో చూసి ఊరుకోకుండా.. ఈమె మెడలో పసుపు తాడు ఉందేంటి అని మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. ఏంటి ఈమెకు పెళ్లయిపోయిందా? ఇదెప్పుడు జరిగిందా? అని చాలా డిస్కషన్ నడుస్తోంది. అయితే అసలు సంగతి ఇది కాదు. రాఖీ పండగ శనివారం కాగా.. అంతకు ముందు రోజు తెలుగు రాష్ట్రాల్లో శ్రావణ శుక్రవారం సందడి కనిపించింది. అలా శ్రీదేవి ఇంట్లో కూడా వరలక్ష్మి వ్రతం చేసుకున్నారు. ఈ పూజ తర్వాత పసుపు తాడుకి కట్టిన కాసు(కాయిన్) మెడలో వేసుకుంది. అయితే దీన్ని తాళిబొట్టుగా పొరబడిన నెటిజన్లు.. పెళ్లయిపోయిందా అని కామెంట్స్ పెడుతున్నారు. ఇది అసలు సంగతి!



# ఎన్టీఆర్ విలన్ కాదా.. వార్2లో మరో స్టార్ విలన్.?

అగ్రనటులు ఎన్.టి.ఆర్, హృతిక్ రోషన్ కలిసి నటించిన ‘వార్ 2’ సినిమా మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు ఉండగా.. ఈ సినిమాతో ఎన్టీఆర్ బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నాడు. అయితే ఈ సినిమాలో ఎన్టీఆర్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించబోతున్నట్లు అందరూ అనుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో హృతిక్‌తో కథానాయకుడిగా నటిస్తుండగా.. తారక్ విలన్ అని అనుకున్నారు. కానీ తారక్ కూడా మంచి షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. అలాగే ఈ చిత్రంలో ప్రధాన విలన్ పాత్రలో ‘యానిమల్’ సినిమాతో సంచలనం సృష్టించిన బాబీ డియోల్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే నందమూరి అభిమానులకు పండగే అని చెప్పవచ్చు. ఇన్నిరోజులు తారక్ విలన్ అని నిరాశలో ఉన్న అతడి అభిమానులు ఈ వార్తతో ఊపిరి పీల్చుకుంటున్నారు. అయితే దీనిపై క్లారిటీ రావాలంటే సినిమా వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.



# అజయ్ దేవ్‌గన్ పిలిస్తేనే వచ్చాడు

## ధనుష్‌తో రిలేషన్‌షిప్ వార్తలపై మృణాళ్ ఠాకూర్

తెలుగు, తమిళంతోపాటు హిందీ భాషల్లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న స్టార్ యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటారు మృణాళ్ ఠాకూర్, ధనుష్. ఈ ఇద్దరు ప్రస్తుతం తమ తమ సినిమాలతో బిజీగా ఉన్నారని తెలిసిందే. అయితే ఈ ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ కొన్ని రోజులుగా నెట్టింట పుకార్లు షికారు చేస్తున్నాయి. కొందరు సోషల్ మీడియా యూజర్లు ఏకంగా మృణాళ్ ఠాకూర్ %బాజూశీఱటఎ% మ్యూజిక్ ప్లేలిస్టును వీరిద్దరి లిలేషన్‌షిప్‌కు సాక్ష్యంగా చూపిస్తూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ వార్తలపై ఫైనల్‌గా మృణాళ్ ఠాకూర్ స్పందించింది. కోలీవుడ్ మీడియాతో చేసిన చిట్‌చాట్‌లో డేటింగ్ వార్తలపై స్పష్టత ఇచ్చింది. తనపై వస్తున్న పుకార్ల గురించి తెలుసునన్న మృణాళ్ ఠాకూర్.. ఆ పుకార్లు చాలా ఎంటర్‌టైనింగ్‌గా, నవ్వొచ్చేలా ఉన్నాయని చెప్పింది. ‘మేమిద్దరం స్నేహితులం. ధనుష్ నాకు మంచి స్నేహితుడు. కేవలం అజయ్ దేవ్‌గన్ ఆహ్వానించడం వల్లే సన్నాఫ్ సర్దార్ 2 ఈవెంట్‌లో పాల్గొన్నాడని.. ధనుష్‌కు తాను ఇన్విటేషన్‌ను పంపలేదని స్పష్టం చేసింది మృణాళ్ ఠాకూర్. ఎవరూ కూడా ఆ విషయాన్ని అపార్థం చేసుకోవద్దని’ చెప్పింది. ఈ కామెంట్స్‌తో ఇద్దరి మధ్య ఎలాంటి రిలేషన్‌షిప్ లేదని క్లారిటీ ఇచ్చేసింది మృణాళ్ ఠాకూర్. మృణాళ్ ఠాకూర్ ప్రస్తుతం తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్ డెకాయిట్ సినిమాలో నటిస్తోంది. దీంతోపాటు హిందీలో మూడు సినిమాలు, తెలుగులో మరో మూవీ చేస్తోంది. ఇటీవలే కుబేర సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ధనుష్.. ప్రస్తుతం ఇడ్లీ కడైతోపాటు పలు సినిమాలను లైన్‌లో పెట్టాడు. ధనుష్, ఆనంద్ ఎల్ రాయ్ కాంబోలో వస్తోన్న తేరే ఇష్క్ మే మూవీ షూటింగ్ ముగింపు పార్టీలో మృణాళ్‌ఠాకూర్ కనిపించడంతో మొదటిసారి ధనుష్‌తో ఈ భామ రిలేషన్‌షిప్‌లో ఉన్నట్టు వార్తలు తెరపైకి చ్చాయి. అయితే మరోసారి సన్నాఫ్ సర్దార్ 2 ఈవెంట్‌లో ధనుష్ కనిపించడంతో ఆ పుకార్లు మరోసారి హల్ చల్ చేశాయి.




# కింగ్డమ్’తో ఆకట్టుకున్నాడు.. ఇప్పుడు ఇలా

ప్రస్తుతం రాజమౌళితో సినిమా చేస్తున్న మహేశ్ బాబు.. ఆ బిజీలో ఉన్నాడు. మరోవైపు నిర్మాతగా కొత్త మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ మేరకు డీటైల్స్ బయటపెట్టారు. ‘కేరాఫ్ కంచరపాలెం’ ఫేమ్ వెంకటేశ్ మహా చాన్నాళ్ల తర్వాత మళ్లీ దర్శకత్వం చేస్తున్నాడు. ఇంతకీ ఈ మూవీ సంగతేంటి? హీరో ఎవరు? టాలీవుడ్‌లో హీరో కమ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా గుర్తింపు తెచ్చుకున్న సత్యదేవ్.. ఇటీవలే ‘కింగ్డమ్’లోనూ హీరోకి సరిసమానంగా ఉండే నెగిటివ్ టచ్ ఉన్న పాత్రలో ఆకట్టుకున్నాడు. ఇప్పుడు వెంకటేశ్ మహా దర్శకత్వంలో కొత్త సినిమా చేయబోతున్నాడు. దీనికి ‘రావు బహదూర్’ అనే టైటిల్ ఫిక్స్ చేయడంతో పాటు ఫస్ట్ లుక్ కూడా వదిలారు.
సత్యదేవ్.. ‘రావు బహదూర్’ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో డిఫరెంట్‌గా కనిపించాడు. చెప్పాలంటే గుర్తుపట్టడం చాలా కష్టం. ముసలి రాజు గెటప్‌లో అస్సలు గుర్తుపట్టలేనట్లు ఉన్నాడు. ‘అనుమానం పెనుభూతం’ అనే ట్యాగ్ లైన్‌తో ఈ మూవీ తీస్తున్నారు. వచ్చే ఏడాది వేసవిలో రిలీజ్ చేస్తున్నట్లు కూడా ప్రకటించేశారు. గతంలో సత్యదేవ్-వెంకటేశ్ మహా ‘ఉమామహేశ్వర ఉగ్రరూపశ్య’ అనే మూవీ చేశారు. కాకపోతే అది రీమేక్. ఇప్పుడు ఒరిజినల్ కంటెంట్‌తో వస్తున్నారు. ఈసారి ఏం మ్యాజిక్ చేస్తారో చూడాలి?

# జాన్వీ కపూర్ ‘పరమ్ సుందరి’ ట్రైలర్ చూశారా.!

బాలీవుడ్ యువ నటులు జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా జంటగా నటిస్తున్న తాజా చిత్రం ‘పరమ్ సుందరి’ ఈ సినిమాకు తుషార్ జలోటా దర్శకత్వం వహిస్తుండగా.. మ్యాడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై దినేశ్ విజన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే పంజాబీ, మలయాళీ ప్రేమకథాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ప్రస్తుతం ఆకట్టుకుంటున్న ఈ ట్రైలర్‌ను మీరు చూసేయండి. ఈ చిత్రంలో సంజయ్ కపూర్, మంజ్యోత్ సింగ్, రెంజి పనీకర్ వంటి నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.




Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,